

# కూరపాటి సేవలు అందరికీ ఆదర్శప్రాయం

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు

కూరపాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన మంత్రి తుమ్మల

9వ పేజీలో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 02, ఫిబ్రవరి 2026 16 పేజీలు




# మున్సిపల్ పీఠంపై.. కాంగ్రెస్ జెండా ఎగరాలి

మంత్రి కొండా సురేఖ..

ప్రభుత్వ పథకాలే అస్త్రాలుగా ప్రజల్లోకి వెళ్లండి

ఐక్యతతోనే విజయం సాధ్యం

ఏదులాపురం సన్నాహక సభలో పిలుపు



ప్రభాతవార్త వార్త ప్రతినిధి,ఖమ్మం: మున్సిపల్ ఎన్నికల సమరంలో కాంగ్రెస్ శ్రేణులు సైనికుల్లా కదలాలని, సంక్షేమ పథకాలను ఆయుధాలుగా చేసుకుని ప్రతి ఇంటి గడపను తట్టాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురం టీసీవీరెడ్డి ఫంక్షన్ హాల్లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి అధ్యక్షతన జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. మున్సిపల్ ఎన్నికల క్షేత్రంలో పార్టీ జెండా రెపరెపలాడడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసం పోటీ ఉండటం సహజమని, అయితే పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ఐక్యంగా ముందుకు సాగాలని మంత్రి సూచించారు. మున్సిపాలిటీలోని 32 వార్డులకు

2వ పేజీలో...

# పేట పేదలకు.. శాశ్వత భవనాలు

## ప్రభాతవార్తతో ఎంఎల్ఎ "ఆది"



- గాదెరాజు ఎస్టేట్‌లో 4వేల కుటుంబాలకు నిలువనీడ
- మున్సిపాలిటీ నివాస అవసరాలకు వినూత్న ప్రణాళిక
- ప్రతిష్ఠాత్మక ఇంటిగ్రేటెడ్ పాఠశాల
- పట్టణంలో పబ్లిక్ టాయిలెట్స్
- క్రీడాభివృద్ధికి ఇండోర్ స్టేడియం
- అత్యంత వేగంగా పట్టణ సుందరీకరణ
- అర్హులైనవారందరికీ ప్రభుత్వ పథకాలు
- మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట
- రహదారి విస్తరణకు అదనపు నిధులు
- రాష్ట్రంలోనే అశ్వారావుపేటకు అత్యంత ప్రాధాన్యత

అశ్వారావుపేట/ ప్రభాతవార్త

కొత్తగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాలిటీని రాష్ట్రంలోనే అభి వృద్ధిలో

16 లో..



2వ పేజీలో...

# కెసిఆర్ సిట్ విచారణపై బీఆర్ఎస్ ఆగ్రహం

జిల్లా వ్యాప్తంగా నిరసనలు, సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

ఖమ్మంలో మాజీ మంత్రి పువ్వాడ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును సిట్ అధికారులు విచారించడాన్ని నిరసిస్తూ

# పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు

తోపులాటలో వన్ టౌన్ సిఐ కరుణాకర్‌కు గాయాలు

చెయ్యి విరగడంతో ఆసుపత్రిలో చికిత్స

బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు నాగరాజుతో పాటు మరో ఇద్దరు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

16లో..

# పాపం పసివాళ్లు

చంద్రుగొండ ప్రభాతవార్త

అమ్మానాన్న ఆలనా పాలనలో బడికి వెళ్లి అక్షరాలు దిద్దాల్సిన పసివాళ్లు



2వ పేజీలో...

అక్షరాలు దిద్దాల్సిన వయసులో బాతుల కాపరులు అయ్యారు

కన్నవారికి కనికరం లేదు

సర్కారు స్పందిస్తే చదువుకుంటామంటున్నారు

# మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

## మొదటి పేజీ తరువాయి..

గాను కాంగ్రెస్ నుంచి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు బరిలో నిలవడంపై ఆమె స్పందిస్తూ, మనలో మనమే కొట్లాడుకుంటే మూడో వ్యక్తి గెలిచే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. నేతలు చొరవ తీసుకుని అభ్యర్థులందరినీ ఏకతాటిపైకి తేవడం అభినందనీయమని పేర్కొన్న మంత్రి, వార్డుకు ఒక్కరే అభ్యర్థి ఉండేలా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులతో రూపొందించిన కరపత్రాన్ని మంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పెంపు వంటి పథకాలు ప్రతి కుటుంబానికి కొండంత భరోసా ఇచ్చాయని ఆమె గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సారథ్యంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ఇదే ఊపుతో మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుని ఆయనకు కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ప్రచార హోరుకు సర్వం సిద్ధంసోమవారం ఉదయం నాటికి అభ్యర్థులందరికీ బిఫామ్‌లు అందజేస్తామని, అప్పటి నుంచే ముమ్మర ప్రచారం మొదలుపెట్టాలని మంత్రి సూచించారు. వార్డుల్లో ఘన విజయం సాధిస్తేనే మున్సిపల్ ఛైర్మన్ పీఠం దక్కుతుందని, ఐక్యతతోనే అది సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నగర అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, తుంబూరు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సిట్ విచారణపై బిఆర్ఎస్ ఆగ్రహం

## మొదటి పేజీ తరువాయి..

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఖమ్మం జిల్లా కేంద్రంతో పాటు ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాలలో ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీలు చేపట్టారు. పలుచోట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరిగిన నిరసన కార్యక్రమాలలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం జిల్లా టబి ఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధు మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, మెచ్చ నాగేశ్వరరావు, బానోత్ చంద్రావతి, ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు తదితరులు పాల్గొన్నారుకాంగ్రెస్ ప్రభుత్వపు దుర్మార్గపు చర్య ..మాజీ మంత్రి పువ్వాడ..ఖమ్మం ,వైరా లలో జరిగిన నిరసన ర్యాలీ ,ధర్నా లో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ..తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని సిట్ విచారణకు పిలవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు.ఛట్ట ప్రకారం 65ఏళ్ళు నిండిన వ్యక్తిని విచారించాలంటే ఆ వ్యక్తి ఉన్న చోటనే విచారణ చేపట్టాలన్నారు.ఆదివారం ఖమ్మం,వైరా లలో జరిగిన నిరసన ర్యాలీలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలా కాకుండా విచారణ పేరుతో నోటీసులు జారిచేసి ఒక మహానాయకున్ని చిన్న బుచ్చాలని చూస్తుందని అన్నారు.తప్పుడు కేసులు పెట్టి వేదించాలని చూసినా కేసీఆర్ విచారణకు సహకరిస్తానని చెప్పడం ఆయన గొప్ప మానవత్వానికి నిదర్శనం అన్నారు.ఫోటో టాపింగ్ అనేది పోలీస్ అధికారులకు మాత్రమే సంబందించినది అంతే కానీ ఏ ముఖ్యమంత్రి కి,మంత్రులకు సంబంధం ఉండదన్నారు.ఇలాంటి తప్పుడు కేసులు పసలేని కేసులు అని,ఆనాడు కేసీఆర్ ఉద్యమ సమయంలోనే ఎదుర్కొన్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టిన నాయకుడిని రాజకీయ కక్షతో విచారణ పేరుతో వేధించడం తగదని ఆయన అన్నారు.ప్రజల ఆకాంక్షలు,ఉద్యమాల త్యాగాలతో సాధించిన తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ఈ సిట్ విచారణ చేపట్టారని విమర్శించారు. ఇది పూర్తిగా రాజకీయ ప్రతీకార చర్యగా ఆయన అభివర్ణించారు.అక్రమ కేసులకు బయపడకుండా మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రావతి,నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ,నాగండ్ల కోటేశ్వరరావు,కూరాకుల వలరాజు,జ్యోతి రెడ్డి,తోట రామారావు,బిక్కసాని జస్వంత్, బుడిగం శ్రీను,మాటేటి నాగేశ్వరరావు,బుర్రి వెంకట్,పసుమర్తి రామ్మోహన్,ముక్కాల రాజేష్,మాజీ సొసైటీ ఛైర్మన్ బీరెడ్డి నాగచంద్రా రెడ్డి,మాజీ గ్రంథాలయం ఛైర్మన్ ఖమర్,జిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్,గిరిబాబు, మంజుల, లీగల్ సెల్ కొత్త వెంకటేశ్వరావు, తిరుమలరావు,సుగుణరావు,కార్మిక విభాగం పాషా, షకీనా,మాధవి,మాటేటి కిరణ్, అశోక్, రాంబాబు,వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ వద్దిరాజు ఆధ్వర్యాన కొత్తగూడెంలో బీఆర్ఎస్ శ్రేణుల బైక్ ర్యాలీ....

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు సిట్ పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడాన్ని వ్యతిరేకిస్తూ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యాన కొత్తగూడెంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, నాయకులు శాంతి నాయక్,కార్యకర్తలు గులాబీ,నల్ల కండువాలు ధరించి రేవంత్ రెడ్డి సర్కార్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

### రేవంత్ రెడ్డిది దుర్మార్గపు చర్య... బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు...

ఫోన్ టాపింగ్ విషయంలో సిట్ విచారణ పేరుతో మాజీ సీఎం కేసీఆర్ను విచారించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుర్మార్గపు చర్య అని టిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ దుయ్యబట్టారు. పాలేరు నియోజకవర్గం పరిధిలోని కమ్మ రూరల్ మండలంలో గల ఎదులా పురం మున్సిపా లిటీలో జరిగిన ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారని తెలంగా ణను సాధించిన కెసిఆర్ను అవమానపరిచే లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ మాజీ ఎంపీపీ బెల్లం తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు అదేవిధంగా మధిరలో జరిగిన నిరసన ర్యాలీ ధర్నా కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ సత్తుపల్లి లో జరిగిన నిరసన కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అశ్వరావుపేట లో జరిగిన కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే మచ్చ నాగేశ్వరరావు పాల్గొన్నారు

# పాపం పసివాళ్లు

## మొదటి పేజీ తరువాయి..

రాష్ట్రం కానీ రాష్ట్రంలో బాల కార్మికులుగా మగ్గుతున్నారు... బాతులు కాపరులుగా కాళ్లకు చెప్పులు లేకుండా కంటి నీళ్ళు తుడుచుకుంటూ బాతుల వెంట పరిగెడు తున్నారు... వారి బాధను చూసిన ఎవరైనా ఏం పాపలు మీకు తల్లి తండ్రి లేరా అని అడిగితే కన్నీటి పర్యంతం అవుతూ తమ తల్లిదండ్రులే కనికరం లేకుండా రోజు కూలీకి ఇక్కడ దాకా పంపారంటూ బోరుమంటున్నారు... ఈ బాధలు మేము భరించ లేము మమ్ముల బడికి పంపిస్తే చదువుకుంటామంటూ అమాయకంగా అడుగు తున్నారు.... ఆంధ్ర నుంచి బాతుల వ్యాపారి దాదాపు 3 వేలకు పైగా బాతు పక్షులను మేత కోసం చంద్రుగొండ ప్రాంతానికి వచ్చాడు... వాటిని కాసేందుకు ఆ బాతులు కంటే కొంచెం ఎత్తు ఉన్న ఇద్దరు చిన్నారులను కారు చౌక కూలికి తెచ్చుకున్నాడు... చూసేవారి హృదయాలను కదిలించే ఈ చిన్నారులను ప్రభాతవార్త ప్రత్యేకంగా కదిలించినప్పుడు ఆ చిన్నారుల ఆవేదన ఉద్విగ్న భరితంగా అనిపించింది.... ఆ చిన్నారుల దీన గాధ పై ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం..

చంద్రుగొండ మండలంలోని పట్టుమని పది సంవత్సరాలు కూడా నిండని ఇద్దరు చిన్నారులను తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులుఆ చిన్నారులకు శాపంగా మారి కన్న తల్లిదండ్రులే బడికి పంపించవలసిన వయసులో పట్టెడన్నం కోసం వారి బంగారు జీవితాన్ని బాతుల బానిసత్వం గా మార్చి ఓ బాతుల వ్యాపారి వద్ద డైలీ కూలిగా ఇద్దరు చిన్నారులను కుదర్చగా ఆ వ్యాపారి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి కావడంతో తెలంగాణ రాష్ట్రానికి బాతులు కాసే అందుకు వస్తున్నా బాతులతో పాటు ఆ ఇద్దర బాల కార్మికుల చిన్నారులను తరలించి వారితో వెట్టి చాకిరి చేస్తూ చంద్రుగొండ మండల లో చుట్టూ ప్రక్కల గ్రామాల తో పాటు మండల కేంద్రానికి చేరుకున్నారు దీంతో గత వారం రోజుల నుండి చంద్రుగొండ అంబేద్కర్ నగర్ నుండి గుర్రాయి గూడెం వెళ్లే రోడ్డు లో బడికి పోవలసిన వయసులో ఉన్న ఇద్దరు చిన్నారులతో మూడు వేలకు పైగా ఉన్న బాతులను వరి పొలంతో పాటు వాగులు వంకలు దురు వాసన వెదజల్లుతున్న బురదలో పరుగులు తీస్తూ బాతులు కాస్తూ దుర్భరమైన జీవితాలను ఘటిస్తున్న చిన్నారులను చూసిన ప్రతి ఒక్కరూ అయ్యో పాపం అంటూ మీ అమ్మ నాన్న లేరా మీరు ఇద్దరే కాస్తున్నారు అంటూ ఆ ఇద్దరు చిన్నారులను అడగగా తమ బాధను దిగమింగుతూ వారు చేస్తున్న ఎట్టి చాకిరి ని వివరిస్తూ వారు కన్నీళ్లను తుడుస్తూ చిన్నారుల దీన గాదని ప్రభాత వార్తకు సమాచారం అందించారు దీంతో అక్కడికి చేరిన రిపోర్టర్ ఆ చిన్నారులను కదిలించగా తమలో తామే కుమిలి. కుమిలి ఏడుస్తూ తమ ఇద్దరి పేర్లు కోటేశ్వరి తల్లిదండ్రి పేరు కత్తుల కోటయ్య తల్లి లక్ష్మి తమ ఊరు పెంటి పాట సంఘం నెల్లూరు అంటూ కన్నీళ్లు కారుస్తూ చెప్పారు ఓ చిన్నారి రెండో తరగతి చదవగా మరో చిన్నారి చదువుకోలేదు అన్నారు తమని తల్లిదండ్రులే మా ప్రాంతానికి చెందిన శ్రీను అనే బాతుల వ్యాపారి వద్ద రోజువారి కూలి రెండు వందలకు ఇద్దరినీ కుదిరించడంతో తమనుఈ ప్రాంతానికి తీసుకువచ్చి వెట్టి చాకిరి చేపిస్తుండు. టైం కు అన్నం ఉండదు ఇద్దరు ఉదయం నుండి రాత్రి వరకు పని చేస్తూనే ఉండాలి ఈ పని మేము చేయలేక పోతున్నాం మమ్మల్ని బడికి పంపిస్తే చదువుకోవాలని ఉంది అంటూ కన్నీటి పర్యంత మైనరు ఆ చిన్నారులను చూసిన ప్రతి ఒక్కరూ భావోద్వేగానికి లోనవుతున్నారుఅసలే పసిపిల్లలు తల్లిదండ్రి లేరు దగ్గర్లో పెద్దలు ఉండడం లేదు ఊరు గాని ఊరు రాష్ట్రంగానీ రాష్ట్రం లోఒంటరిగా బాతులు కాస్తున్న వారిపై కామాంధులు ఎవరైనా కన్ను పడితే కాపాడేది ఎవరు.... అసలే ఈ మధ్యకాలంలో చిన్నారులపై జరుగుతున్న అగత్యాలు అన్ని ఇన్ని కావు. రాష్ట్రంలో ఎక్కడో ఓ చోట ఇలాంటి అగైత్యాలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆ చిన్నారులను తమ రాష్ట్రానికి తరలించాలి అని వారిని కూలికి పెట్టుకొని బాల కార్మికులతో వెట్టి చాకిరి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు ... కలెక్టర్ సార్ కాస్త కరుణిస్తే ఆ చిన్నారి లుబాతుల బానిసత్వం నుండి బడిబాట పట్టనున్నారు ...

### ఆ చిన్నారుల బాధ చూడలేక ప్రబాత వార్తకి సమాచారం ఇచ్చాము....బి రాము"చంద్రుగొండ

గత వారం రోజుల నుండి ఇద్దరు చిన్నారులు వేల సంఖ్యలో ఉన్న బాతులను కాస్తున్నారు కాళ్ళకి చెప్పులు సరైన దుస్తులు లేవు దుర్వాసన వెదజల్లే బురదలో వారు బాతులును కాస్తున్నారు చదువుకోవలసిన వయసులో బాతులు కాస్తున్న చిన్నారులను కూలికి పెట్టుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినారు ....

### ఆ చిన్నారులను చూస్తే కన్నీళ్లు వస్తున్నాయి.....చంద్రుగొండ గ్రామస్తురాలు సీతమ్మ...

ఆ ఇద్దరు చిన్నారులను చూస్తే ఎవరికైనా కన్నీళ్లు రావాల్సిందే ఆ. చిన్ని చేతుల్లో బలపాలు పట్టవలసిన చేతుల తో కర్రలు పట్టుకొని బాతులు పరుగులు తీస్తూ కాస్తున్నాతీరును చూస్తే ప్రతి ఒక్కర నీ కంటతడి పెట్టిస్తుంది వారికి కనపడిన వారినెల్ల అమ్మ బాతులను కాయలేక పోతున్నాము మమ్మల్ని బడికి పంపించండి ప్లీజ్... అంటున్న మాటలు వింటే మా కడుపు తరుక్కుపోతుంది ఆ తల్లిదండ్రులు ఎలా పనిలో పెట్టినారో బాల కార్మికులు అని తెలిసి ఈ బాతుల వ్యాపారి ఆ చిన్నా రులను ఎలా పెట్టుకున్నారో ఆయనకి ఆంధ్ర రాష్ట్రంలో పలుకుబడి బాగానే ఉండొ చ్చు ఇంకా ఆయన వద్ద ఎంతమంది బాల కార్మికులు ఉన్నారో అధికారులు గుర్తించి అతనిపై చర్యలు తీసుకోవాలని ఆ బాల కార్మికులకు విముక్తి కలిగించాలని కోరినారు

### ఆ చిన్నారులపై కామాందులో కన్ను పడితే.......కునమ్మ...

ఇద్దరే ఒంటరిగా బాతులు కాస్తున్న వారిపై కామాంధుకళ్ళు పడితే వారిని కాపాడేది ఎవరు ఈ మధ్యకాలంలో కామముతో కళ్ళు మూసుకుపోతున్న కామాంధులు చిన్నారులు అని తెలిసి కూడా తమ కామ కోరికలు తీర్చుకునేందుకు చిన్నారులను సిది మేస్తున్న ఘటనలు రాష్ట్రంలో ఏదో ఒక మారు మూలలో జరుగుతూనే ఉన్నాయి అలాంటి ఘటనలు ఇక్కడ జరగక ముందే అధికారులు స్పందించి ఆ చిన్నారులను తమ తల్లిదండ్రుల వద్దకు పంపించి వారిని కాపాడాలని కోరినారు

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**రెబల్స్ బెడద లేకుండా చూడాలి**

**ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం**

**విల్లేకర్ల సమావేశంలో మంత్రి కొండ సురేఖ**

**ఖమ్మం ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష ్యంగా పనిచేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ ,రాష్ట్ర అటవీ పర్యావరణ,దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండ సురేఖ మాట్లాడుతూ... గత బి ఆర్ ఎస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారని, ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా , చేపట్టిన పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి చూపించామని ఆరు పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళామని అన్నారు. రేషన్ కార్డులు ఇవ్వకుండా,



డబుల్ బెడ్ రూంలు తూతూ మంత్రంగా కొనసాగిచారని, కోట్లాది రూపాయలు దండుకోవటమే పరమావధిగా పరిపాలనగావిం చారని ఎద్దేవా చేశారు.అందుకు ప్రజలు గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పి,కాంగ్రెస్ పార్టీ కి అధికారాన్ని కట్టబెట్టారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజా పాలన విజయవంతంగా కొనసాగుతుంది అన్నారు.మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లగా ఒకరి కంటే ఎక్కువ ఉన్న దగ్గర శాసనసభ సభ్యులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు అందరూ కలిసి గెలిచే అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. రెబల్స్ ఉన్న ప్రాంతంలో వారిని సముదాయించి ఒక్క అభ్యర్థి ఉండే విధంగా చూడాలని రెబెల్స్ బెడద లేకుండా చూసుకోవాలని పార్టీ ముఖ్య నాయకులకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , ఏ ఐ సి సి సెక్రటరీలు మంత్రివర్గ సభ్యుల సూచనల మేరకు అభ్యర్థుల ఎంపిక సజావుగా జరుగుతుందని,ఎక్కడైనా పొరపొచ్చాలు ఉంటే నాయకుల మధ్య సమన్వయం చేస్తామని, అదే విధంగా అధినాయకత్వానికి వివరిస్తామని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు దీపక్ చౌదరి, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్,జెర్రిపోతుల అంజనీ కుమార్,ముళ్ళపాటి సీతారాములు, రంగా జనార్ధన్, ఏలూరి రవికుమార్, గజ్జి సూర్యనారాయణ,బచ్చలకూరి నాగరాజు, బెజ్జం గంగాధర్ ,కిరణ్, ఫరీద్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# లోపమెవరిది.. శాపమెవరికి...?

**సరిదిద్దేదెవరూ...?**

**వికటించే భోజనంతో..విద్యార్థులు వికసించేదెట్లా..?**

**ప్రభుత్వ బడుల్లో పెట్టే... "భోజనం" ఆరోగ్యపరిశుబ్రమేనా...?**

**ఉన్నతాదికారులు పర్యవేక్షణ కొరవడిందా..?**

**మెరుగైన వంట సౌకర్యాల లేమి..?**

**కలుషితమోతున్న మధ్యాహ్నం భోజనం...?**

**పాఠాలు నేర్చే విద్యార్థులు..**

**అస్వస్థతతో హాస్పిటల్ మంచమెక్కుతున్న దుస్థితి ..**

**బడుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రజలు వేడుకోలు..**

*.కొణిజర్ల ఫిబ్రవరి 01 ప్రభాత వార్త:*

సమాజ వికాసానికి విద్య" ప్రదాన అక్షరకిరణపునాది.అట్టి విద్యను విద్యార్థులు ఉన్నంతంగా చదివి అన్నిరంగాల్లో వికసించి, తద్వారా సమాజ ప్రగతికి బంగారు బాటలు వేస్తారనే నిత్యసత్యాన్ని గ్రహించిన పాలకులు, వివిధ ప్రభుత్వ పధకాలతో ప్రభుత్వ బడులను ఉన్నతీకరించే లక్ష్యానికి తోడు అందులో చదివే విద్యార్థులకు పోషకాహారాన్ని అందిపెట్టి మెరుగైన ఆరోగ్యబాలలుగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో "మధ్యాహ్న భోజనం" పథకానికి శ్రీకారం చుట్టి దృఢ సంకల్పంతో అమలు జరుపుతూనే,బడుల్లో వండే భోజన పదార్థాలు ఆరోగ్యంమా.. లేక వికటించి విషతుల్యమై, హాని తలపెడుతుందోనేనే పర్యవేక్షణను సంబందించిన అధికారులు క్షేత్రస్థాయిలో నిత్యం ఓ కన్నేవేసి మధ్యాహ్న భోజన పదార్థాలను పరిశీలించి చూడాలి..అట్టి వాటిపై ఏ కాస్త అనుమానం వచ్చినా, తిని చూడవలసిన ప్రత్యేక భాధ్యత వారిపై ఉన్నది. కానీ ఆట్టి భాధ్యతను మరిచిన కొందరు అధికార,ఉన్నతాధికారులు తమ విధులను మరచి,నిరక్ష ్య వ్యవహారధోరణితో అలసత్వం ప్రదర్శిస్తుండడంతో..కొన్నిసార్లు ఆయా ప్రభుత్వ పాఠశాల బడుల్లో వండిన భోజన పదార్థాలు కలుషితమవడంతో.. అట్టిదాన్ని తిన్న విద్యార్థుల్లకు వికటించి ,వాంతులు, కడుపులో నొప్పి,విరేచనాలతో అస్వస్థతకు గురై కుప్ప కూలి చికిత్స కోసం వైద్యశాల మంచం ఎక్కుతున్న దుర్భరదౌర్భాగ్య తప్పిద దుస్థితి ఘటనలు రాష్ట్రంలో నేటికీ నిత్యం ఎదో ఒక మూలన చేసుకుంటూనే ఉండడం శోచనీయం. కాగా మంచి ఆరోగ్యాహారాన్ని తిని హాయిగా పాఠాలు నేర్చుకోవాల్సిన విద్యార్థులు కాస్త... ఇలాంటి కొందరు అధికారుల నిరక్ష ్య పర్యవేక్షణలోపంతో, జరిగిన తప్పిదమే.. ఆ అభం శుభం తెలియని పసి విద్యార్థిబిడ్డలు కలుషితాహార శాపానికి బలఉతున్నా, నేటికీ కొందరు అధికారుల అలసత్వం సమసి పోకపోవడం దురదృష్టకరమని బాధిత తల్లిదండ్రులు ఆవేదనతో విమర్శిస్తూ, మొరపెడుతున్నారు.కాగా ఇటువంటి ఘటనే మొన్న శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండల పరిధిలో బోజ్యా తండా ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో కలుషిత మధ్యాహ్నభోజనం తిని 18 మంది విద్యార్థులు మంచం పట్టిన ఘటన తెలిసిందే..వారు కోలుకొని ఇంటికి వచ్చిన సంగతి తెలిసిందే.. కాగా ఇట్టి ఘటనతో అధికార అంతరంగం మేల్కొని సంబంధిత ప్రధానోపాధ్యాయుడు మురళీ కృష్ణ తన విధుల్లో నిరక్ష ్యం వహించినందుకు గాను సస్పెన్షన్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశాలు ఇవ్వడమే కాకుండా, విచారణకు కమిటీని కూడా నియమించి, తక్షణ చర్యలు తీసుకున్న డిఈఓ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఇదే మండలంలో గడచిన నాలుగైదు నెలల్లోనే ఇలా మరో సారి చోటు చేసుకోవడం కొసమెరుపు. కాగా ఇందుకు గల ప్రధాన కారణాలను తొంగి చూస్తే...ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహణ, సదుపాయాలు అరకొరగానే ఉన్నాయనేదానికి వాస్తవ నిదర్శనమేంటంటే.. ప్రభుత్వ పాఠశాలలో సరైన సౌకర్యాలతో కూడిన వంట ప్రదేశం లేకపోవడం, ఆరుబయట, లేదా చెట్ల కిందనే వంట చేయడానికి, తోడు వంటలో ఉపయోగించే కందిపప్పు, కూరగాయలు, నూనె, గుడ్లు నాణ్యత లేనివి వండం, మెనూ పాటించకపోవడమే..కాక పాఠశాలలో విద్యార్థులు త్రాగడానికి పరిశుభ్రమైన మంచినీటి సదుపాయాలు లేకపోవడం దుర్భరం, ఒక వేల అన్నీ ఉన్నా వంట పనివాళ్ళు హడావిడితో ఉడికీఉడకకుండా వండడం,ఆ వండిన భోజన పదార్థాలు రుచికరారోగ్యంగా ఉన్నాయో లేవోననేది సంబందించిన అధికారుల పర్యవేక్షణ కొరవడడం తదితర కారణాలతో కొన్ని సందర్భాల్లో వండినవి కలుషితవిషతుల్యంగా మారి వికటిస్తున్నాయనేది ఆయా గ్రామాల ప్రజల విమర్శ. దీనికి తోడు మధ్యాహ్నం భోజనం కార్యక్రమాన్ని నిర్వహించే వారికి, కనీస వేతనం లేకపోవడమే కాక వారు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవడం సవాలుగా మారిందనేది అక్షర సత్యం.వారికి ఏనెలకానెలా సకాలంలో వేతనమిస్తూ,పూర్తి సదుపాయాలతోకూడిన వంటశాలలను సమాకుర్చవలసిన తక్షణ అవసరం ప్రభుత్వంపై ఉన్నదనేది గ్రహించాలి. ఇకనైనా ప్రభుత్వ పెద్దలు ఉన్నతాధికారులు స్పందించి, ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన మోలిక వసతులు పూర్తి స్థాయిలో కల్పించడంతో పాటు, విద్యార్థుల మెరుగైన విద్యాభివృద్ధి, వికాసానికి పాటు పడాలని, ప్రజలు ప్రజాసామికవాదులు, మేధావులు,కోరుతున్నారు.






## బైక్ పై నుండి పడి యువకుడు మృతి..

*కొణిజర్ల ఫిబ్రవరి 01 ప్రభాత వార్త :*

బైక్ మీద తాను వెళుతున్న రోడ్డులో ప్రమాదవశాత్తు కిందపడి యువ మత్స్యకార్మికుడు మృతి చెందిన విషాద దుర్ఘటన వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు గ్రామంలో పల్లిపాడు ఏన్కూరు వెళ్ళే రహదారిపై ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. మున్సిపాలిటీ పరిధిలో లాలాపురం గ్రామానికి చెందిన యువ మత్స్య కార్మికుడు షేక్ యాకూబ్ మియా(33) పల్లిపాడు నుంచి ద్విచక్ర వాహనంపై తన ఇంటికి వెళుతుండగా ఆనుకొని రీతిలో ప్రమాదం చోటుచేసుకోవడంతో



తలకి తీవ్రమైన దెబ్బతగలడంతో మృత్యువాతప డ్డాడు.మృతునికి భార్య అమినా బీ,రెండు మూడేళ్ళ వయస్సు కలిగిన ఇద్దరు పిల్లలు ఉన్నారు.కాగా యువడు ఇలా చిన్నవయసులో రోడ్డు ప్రమాదం సంబవించి అనంతలోకాలకు చేరడంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించిన తీరు చూపరులను కంట తడి పెట్టించింది.మృతుని కుటుంబ సభ్యుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు పంచనామా నిర్వహించి, అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారని, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సూరజ్ తెలిపారు.

## ఉప సర్పంచ్ శెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాళ్లగూడెంలో

## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

**250 మంది రోగులకు పరీక్షలు, మందులు పంపిణీ**

**ఆరోగ్యమే మహాభాగ్యం మన ఆరోగ్యం మన చేతుల్లోనే**

**సర్పంచ్ లకావత్ సునీత, ఉపసర్పంచ్ శెట్టి శ్రీనివాస్**

*కామేపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం లో ఆదివారం ఉప సర్పంచ్ శెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం అయింది. ఖమ్మం మాక్స్ కేర్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 250 మందికి పైగా రోగులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల ను పంపిణీ చేశారు.మెగా



వైద్య శిబిరాన్ని సర్పంచ్ లకావత్ సునీత,ఉప సర్పంచ్ శెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభా గ్యం అన్నారు.మన ఆరోగ్యం మన చేతుల్లో నే ఉంటుందని స్పష్టం చేశారు.రక్త పరీక్ష లు,ఈసీజీ తదితరు ఆరోగ్య పరీక్షలను వైద్యులు డాక్టర్ అభిషేక్ దొంతుల,డాక్టర్ చంద్రశేఖర్,డాక్టర్ శ్యాం కుమార్ కొట్నీ, డాక్టర్ వాణి ప్రపూర్ణ,డాక్టర్ దుశ్యంత్ నిర్వ హించారు.ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఉప సర్పంచ్ శెట్టి శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రముఖ వైద్యులతో వైద్య పరీక్ష లు నిర్వహించి మందులు పంపిణీ చేసి ఆదుకున్నందుకు రోగులు, స్థానికులుఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ శిబిరంలో బిఆర్ఎస మండల యువత మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంగడాల నరేష్,మండ కార్యదర్శి కంపసాటి సురేష్, మండల పార్టీ నాయకులు శెట్టి సంతోష రావు,ముత్యం రామకృష్ణ,అంగడాల అనంత రాములు, గోకర ఉపేందర్, కోల రమేష్, బొంగాని కృష్ణ, గోకర ఉపేందర్, పెరుగు రాము తదితరు పాల్గొన్నారు.

## వైరా లో కాంగ్రెస్ తల్లడిల్లి పోతోంది

**వైరా మున్సిపాలిటీ ఎన్నికలవేళ అధికార పార్టీలో వర్గ రాజకీయాలు బగ్గు మంటున్నాయి.**

**పతాక స్థాయికి చేరిన గ్రూప్ రాజకీయాలు రణ రంగాన్ని తలపించిన నామినేషన్ పర్వం**

**వైరా కాంగ్రెస్ వర్గ రాజకీయాలకు సురేఖ మంత్రం ఫలిస్తుందా**

*వైరా టౌన్ జనవరి 31 (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య విభేదాలతో వైరా అధికార పార్టీ తల్లడిల్లి పోతోంది. మున్సిపాలిటీ ఎన్నికల గ్రూపు రాజకీయాలు పతాక స్థాయికి చేరాయి.శుక్రవారం కాంగ్రెస్ తరపున వేసిన నామినేషన్లు రణ రంగాన్ని తలపించాయి. దీంతో ఆ పార్టీ నాయకులు అనైక్యత వలన కార్యకర్తలు అయోమయం గందరగోళం నెలకొంది దీంతో ఆ పార్టీ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. హేమాహేమీ నాయకులు చైర్పర్సన్ పదవి కోసం పోటీ పడుతూ సిగపట్లకు దిగారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు రెండు వర్గాలుగా విడిపోయి పోటాపోటీగా వార్డుల్లో నామినేషన్ వేశారు. ఓసి మహిళకు చైర్ పర్సన్ పదవి రిజర్వ్ అయింది ఈ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సతీమణి ఇందుమతి, రాష్ట్ర మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్ సతీమణి బొర్రా ఉమాదేవి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఈ మున్సిపాలిటీలో ని పల్లిపాడు గ్రామానికి చెందిన రాంపుడి రోశయ్య కోడలు రాంపుడి రాజ్యలక్ష్మి ్రీ, వైరా లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి చంద్రకళ బరిలో ఉన్నారు.కొండా మంత్రం ఫలించేనా మున్సిపాలిటీ ఎన్నికలకు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఇన్చార్జిగా నియమించారు. ఆమె ఈరోజు వైరా మున్సిపాలిటీ ఎన్నిక విషయంపై కాంగ్రెస్ పార్టీ నాయకుల సమీక్ష సమావేశం స్థానిక శాసనసభ్యులు సభ్యులు రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఈరోజు ఉదయం 10 గంటలకు వైరా రానున్నారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీలో పోటా పోటీగా నామినేషన్లు వేసిన కౌన్సిలర్ అభ్యర్థుల తుది నిర్ణయం ఉంటుందని తెలుస్తోంది. వర్గాలతీతంగా కొన్ని కౌన్సిలర్ల సీట్లు కేటాయింపు ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఈరోజు జరిగే సమావేశంలో తుది నిర్ణయం ఉంటుందని చెబుతున్నారు. తుది నిర్ణయం ఏకాభిప్రాయం లేకపోతే వైరా కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతుందో ఆసక్తిగా కార్యకర్తలు నాయకులు ఎదురుచూస్తున్నారు. ఎవరైనా ఇండిపెండెంట్ గా పార్టీ వ్యతిరేకంగా పనిచేస్తే కఠిన చర్యలు తప్పవని బహిష్కరణలు కూడా ఉంటాయని రాష్ట్ర పీసీసీ ఇప్పటికే తెలియజేసింది ఇక ఏం జరుగుతుందో చూడాలి.ఈరోజు జరిగే సమీక్ష సమావేశంలో అంతా సర్దుకుపోతోందిని ఒక ముఖ్య నాయకులు వెల్లడించారు . ఇదిలా ఉండగా



కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కింగ్ మేకర్లమని చెప్పుకుంటూ పార్టీని నాయకులను పక్కదోవ పట్టిస్తున్నారని కార్యకర్తలు బహిరంగంగానే చెబుతున్నారు. ఏది ఏమైనా వైరా మున్సిపాలిటీ ఎన్నికలవేళ కాంగ్రెస్ పార్టీలో రసవత్త రాజకీయాలు తెర లేచాయి బి ఆర్ ఎస్ పార్టీ ఇప్పటికే గట్టి పోటీ ఇచ్చేందుకు క్షేత్రస్థాయిలో పార్టీ ప్రచారంలో దూసుకుపోతోంది.

## సిట్ విచారణ పేరుతో కెసిఆర్‌పై కక్ష సాధింపులు గర్హనీయం..

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త: తెలంగాణ బాపు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై సిట్ విచారణ పేరుతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం గర్హనీయమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని నిరసిస్తూ బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ప్రధాన కూడలిలో ఆదివారం ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల అమలులో విఫలమైంది, అదే విధంగా మహిళలకు 2500 రూపాయల గౌరవ వేతనం, రైతులకు రైతు బంధు, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ తో ఉద్యోగాల నోటిఫికేషన్లు , బాలికలకు స్కూటీలు ,నవ వధువులకు కళ్యాణ్ లక్ష్మి ౖ భరోసా కింద తులం బంగారం వంటి అనేక ముఖ్యమైన పథకాల అమలు మరిచిపోయి సబండ వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ



మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలను తప్పుదోవ పట్టించాలని దురుద్దేశంతో ఫోన్ టాపింగ్ వ్యవహారం అంటూ ప్రతిపక్షం అధినాయకత్వంపై సిట్ విచారణ పేరుతో కక్ష సాధింపులకు పాల్పడుతున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుషత్వాని తెలంగాణ వ్యాప్తంగా ప్రజానీకం నిరసిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొడియం నరేంద్ర, కె వి రమణ , ఇసంపల్లి వెంకటేశ్వర్లు, వలదాసు సాలయ్య , తోకల శ్రీను , పాటి అశోక్ వార్డు సభ్యులు, ఖాదర్ ,టిప్పుసుల్తాన్ ఆటో యునియన్ అధ్యక్షులు సారపాక భూక్యా క్రిష్ణ, సుదర్శన్ , సుబ్బారావు, శ్రీను, విజయ్, రాము, కుమార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## అండర్ 14 స్టేట్ టీంకి సెలెక్ట్ అయిన భద్రాద్రి యువకుడు



భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) నిర్వహించిన అండర్ 14 స్టేట్స్ సెలక్షన్స్‌లో భద్రాచలం చేతన క్రికెటర్ అకాడమీకి చెందిన ప్రసన్న కుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచి అండర్ 14 స్టేట్ టీంకి సెలెక్ట్ అయ్యారు. వైజాగ్‌లో జరగబోయే సౌత్ ఇండియా అండర్ 14 టోర్నమెంట్‌లో పాల్గొనబోతున్నాడు. ప్రసన్న కుమార్ ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతూ పేదరికాన్ని అనుభవిస్తున్న తరుణం లో తనలో ఉన్న ప్రతిభను చేతన క్రికెట్ అకాడమీ ప్రధాన కోచ్ చరణ్ తేజ గుర్తించి తనకు అన్నివిధాల ఆర్థిక సహాయం చేస్తూ తనకు కావాల్సిన క్రీడా పరికరాలు సమకూరుస్తూ తన క్యాంపు లోనే ఉచిత కోచింగ్ అందిస్తూ ప్రసన్నకుమారు ని బీదితి స్టేట్ టీం కి సెలెక్ట్ కావటానికి ముఖ్య పాత్ర పోషించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పెద్దలు ప్రశంసలు అందజేశారు..

## నూతన ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలి

– గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపిన సిపిఎం పార్టీ కార్యకర్తలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన ఉపాధి హామీ పథకంవిబి జి రామ్ జి బిల్లును రద్దు చేయాలని సిపిఎం పార్టీ దుమ్ముగూడెం శాఖ ఆధ్వర్యంలో ఆదివారం దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న మహాత్మగాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు తొలుత సిపిఎం పార్టీ దుమ్ముగూడెం శాఖ కార్యదర్శి సారేపల్లి త్రినాధులు అధ్యక్షతన శాఖ సమావేశం జరిగింది అనంతరం శాఖ ఆధ్వర్యంలో నూతన ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) స్థానంలో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) బిల్లు, 2025 (విబి జిఆర్ఎఎంజి) ద్వారా కూలీల పొట్టలు కొట్టాలని బీజేపీ సర్కార్ యోచిస్తుందని తక్షణమే ఆ బిల్లును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు వామపక్షాల మద్దతుతో నాటి యూపీఏ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తితో పని చేసే హక్కు ఉద్దేశ్యంతో ఎంఎన్ఆర్ఇజిఎ చట్టం సాధించబడిందని బీజేపీ 12ఏండ్ల పాలన ఈ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు అనేక చట్టాలను రద్దు చేస్తూ బిల్లుల రూపంలో తెస్తూ ఒకవైపున కార్పొరేట్ శక్తులకు ఎర్రతివాచి పరుస్తూ మరోవైపు కార్మికులు, వ్యవసాయ కూలీల పొట్టలు కొట్టే విధంగా ఇప్పటికి రాజ్యాంగబద్ధంగా ఉన్న చట్టాలన్నింటిని తొలగిస్తుందని దుయ్యబట్టారు



గతంలో పూర్తిగా నూటికి నూరు శాతం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ తో నడిపించే ఈ చట్టాన్ని ఇప్పుడు కేంద్రం 60 శాతం రాష్ట్రాలు 40 శాతం బడ్జెట్ కేటాయించాలని నిబంధన ఈ బిల్లులో ఉందన్నారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర భారం పడుతుందన్నారు. పని గ్యారంటీ హామీతో కూడిన ఉపాధి చట్టాన్ని బిల్లుగా మార్చడం దారుణం అని అన్నారు ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగిస్తూ 200 పని దినాలు కల్పిస్తూ కనీస వేతనం అమలు అయ్యేటట్టు చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు యలమంచి శ్రీనుబాబు, బైరెడ్డి సతీష్, శాఖ సహాయ కార్యదర్శి హుస్సేన్, బర్రి నరసింహారావు, దల్లి వేణు, రాజేష్, గణేష్ రెడ్డి, నరేంద్ర, కర్రి బుజ్జి, నూక రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు చేయూత ట్రస్ట్ అండ...

**- పుట్టి నరసింహారావుకి ఆర్థిక చేయూత అందజేత..**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



నిరుపేద కుటుంబాలకు చేయూత ట్రస్ట్ అండగా నిలబడుతుందని ట్రస్ట్ గౌరవాధ్యక్షులు కె వెంకటేశ్వర్లు(కేవీ) అన్నారు. బూర్గంపహాడ్ మండలం మొరం పల్లి బంజరు గ్రామానికి చెందిన పుట్టి నరసింహారావు కు ఆదివారం బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ వారు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పుట్టి నరసింహారావు జీవనోపాధి కోసం తాపీ పని నిమిత్తం హైదరాబాదులో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో గత వారం రోజుల క్రితం అనుకోకుండా ప్రమాదం జరగడంతో ప్రమాదంలో రెండు కాళ్లు విరిగిపోయాయి. కుటుంబ సభ్యులు క్షేతగాత్రుడిని భద్రాచలం ప్రైవేట్ ఆసుపత్రిలోని ఆరోగ్యశ్రీ కింద అడ్మిషన్ చేయించి వైద్యం అందిస్తున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో పూట గడవడానికి ఇబ్బంది పడుతున్న వేళ కనీసం ఖర్చులకు కూడా డబ్బులు లేకపోవడంతో చేయూత ట్రస్టు వారిని సహాయం అడగడంతో వెంటనే స్పందించిన చేయూత ట్రస్టు ఆదివారం మూడువేల రూపాయలను భద్రాచలం ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రుడికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి చేయూత ట్రస్టు ఎన్నో నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా విద్య వైద్య రంగాలలో ప్రధానంగా నిరుపేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తూ సేవలందిస్తుందని మానవసేవే మాధవ సేవ అనే పదానికి భావం చెప్తూ అభాగ్యులకు అండగా నిలబడుతుందని అన్నారు. భవిష్యత్తులో పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవటానికి ఒక గ్రంథాలయాన్ని మొరంపల్లి బంజరు బస్టాండ్ ప్రాంతంలో ప్రారంభించిన ఉన్నట్లు తెలిపారు. ట్రస్టు కుటుంబ సభ్యుల సహకారంతో రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి జెక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి పుట్టి రాజేష్, ట్రస్ట్ కుటుంబ సభ్యులు సెనగ మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సత్యనారాయణ స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**- భక్తులకు అన్నప్రసాద వితరణ**

**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**సారపాక, ప్రభాతవార్త:** సారపాక తాళగుమ్మూరు గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సత్యనారాయణ స్వామి వారి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ధ్వజకుంభారాధన చేసి అరుణహోమం నిర్వహిస్తారు. సాయంత్రం పూర్ణాహుతి బలిహరణ చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛరణతో రాత్రి శ్రీ భూ సమేత సత్య నారాయణస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నేడు శ్రీసూక్త లక్ష్మీ ౖహోమం చేస్తారు. అనం తరం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేపట్టనున్నారు. సాయంత్రం గ్రామంలో స్వామి వారి శోభాయాత్ర కొనసాగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. ఫిబ్రవరి 3న సుదర్శన నరసింహహోమం నిర్వహించనున్నారు. మహాపూర్ణా హుతి తర్వాత చక్రస్నానం చేయి స్తారు. ఉంజలిసేవ, మహదాశీర్వ చనంతో ఉత్సవాలు ముగుస్తాయని. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని ,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ బాధ్యులు



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సుఖవాసి వెంకటరత్నం, ఆలయ కమిటీ చైర్మన్ జలగం చంద్రశేఖర్, ఆలయ సేవాసమితి అధ్యక్షులు దేవి రెడ్డి వెంకట్రామిరెడ్డి, గౌరవ అధ్యక్షులు కన్నె దారి వరప్రసాద్, కమిటీ సభ్యులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గోదావరి నదిహారతి కార్యక్రమం

భద్రాచలం, కల్చరల్ ప్రభాతవార్త:

మాఘ(వ్యాస పూర్ణిమ)ను పురస్కరించుకొని భక్తుల కోలహాలం జై జై దానాలతో భద్రాచలం గోదావరి మాత నదిహారతి అర్చక స్వాముల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో మాఘ (వ్యాస పౌర్ణమి) సందర్భంగా సాయంత్రం ఐదు గంటలకు భద్రాచలంలోని చిన్నారులతో ప్రత్యేక భజన కార్యక్రమం మరియు భక్తి గీతాలతో భక్తుల జైశ్రీరామ్య నమః అని శ్రీరామ స్మరణతో గోదావరి నదికి భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామ వజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి



కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు. గోదావరి నదిహారతి కార్యక్రమాన్ని తిలకించడానికి భక్తులతో పాటు భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సతీమణి మనిషా రాహుల్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూణేం కృష్ణ, దేవస్థానం డి ఈ రవీందర్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, అశోక్ కుమార్, కృష్ణమాచార్య, కారంబరీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో కిష్కిందకాండ

**- దయ గాడి దండయాత్ర**

**- ముష్కరుల వలె పంట పొలాలను నాశనం చేస్తున్న మారుతీలు**

**- ఈ కోతుల సమస్యకు పరిష్కారం ఎప్పుడు**



**అశ్వాపురం ప్రభాతవార్త ఫిబ్రవరి 1:**

అశ్వాపురం మండలంలో ప్రధాన గ్రామ పంచాయతీలలో కోతుల బెడదపరితంగా పెరిగిపోయింది. గుంపులు గుంపులుగా వస్తూ పంట పొలాలను నాశనం చేయటంతో పాటు ఇళ్లల్లోకి దూరి వస్తువులను ధ్వంసం చేస్తున్నాయి ప్రజలపై దాడులు చేస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నాయి. మండలంలో ప్రధానంగా మల్లెలమడుగు మొండికుంట నెల్లిపాక బంజర తదితర గ్రామపంచాయతీలలో కోతుల బెడద విపరీతంగా పెరిగిపోయింది. పంట పొలాలపై ముష్కరుల వలె దాడులు చేసి పంటలను నష్టపరుస్తున్నాయి. గ్రామాలలో కూడా ఇళ్లల్లోకి చొరబడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ కోతుల బారిన పడి గ్రామాలలో ఉన్న ప్రతి ఇంటిలో ఒకరు గాయాల పాలైన సందర్భాలు ఉన్నాయి. గ్రామీణ వాతావరణం లో ప్రతి ఇంటిలో ఏదో ఒక కూరగాయకు సంబంధించిన పంటలు వేసుకుంటూ ఉంటారు. వీటి బెడద వల్ల అవి కూడా వేయలేక పోతున్నారు. వేసిన పంటను ధ్వంసం చేసి ఫలసాయాలను కోతుల పాలు అవుతుంది కాబట్టి ఇంకా ఇంటి ఆవరణలో వేస్తున్న సందర్భంలో ప్రజలు వాటిని చెదిరిస్తున్న క్రమంలో అవి ప్రజలపై దాడి చేయడంతో పలువురు గాయాల పాలు కూడా అవుతున్నారు. గ్రామాలలో ప్రతి ఇంటిలో కోతుల బారినపడి గాయాల పాలైన వారు ఒకరు ఉన్నారు. వీరందరూ కోతులు చేసిన గాయాలతో ప్రభుత్వ దవాఖానాలలో వ్యాక్సిన్లు వేపిచ్చుకుంటున్నారు. అదే గ్రామంలో వ్యాక్సిన్లు వేపించుకున్న కానీ శారీరక ఇబ్బందులతో చేతులు కాళ్లు విరిగి వికలాంగుల పరిస్థితి దాపురించిన వాళ్ళు కూడా లేకపోలేదు. రైతులకు పూర్తిగా నష్టం వాటిల్లుతున్నది. నారు పోసిన దగ్గర నుండి వరి కంకులు ఒరిగిన దగ్గర దాకా ఈ కోతులు పంట పొలాలను నష్టపరుస్తున్నాయి. వాటికి ఇష్టం వచ్చిన రీతిలో ధ్వంసం చేసి రైతులను నష్టపరుస్తున్నాయి. గ్రామాలలో దుకాణాల దగ్గరికి వెళ్లి కుటుంబ అవసరాల నేపథ్యం లో సరుకులు కొనుక్కొని ఇంటికి వెళ్లే క్రమంలో కోతులు దాడి చేసి వాటిని లాక్కు వెళ్లి ఒకవేళ సరుకులు వారి చేతికి అందని క్రమంలో వినియోగదారు లపై దాడి చేస్తున్నాయి. గతంలో ఫారెస్ట్ వారి సహాయంతో మొండికుంట పరిసర ప్రాంతాల్లో వ్యాన్లు పెట్టి పట్టించి అడవిలోకి వదిలారు. కానీ ఈరోజు 100 ఉన్న కోతులు సంవత్సరం దాటేసరికి 300 అవుతున్నాయి. అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతం కావడంతో అశ్వాపురం మండలానికి బూర్గంపాడు మండలానికి మధ్యలో దట్టమైన అటవీ ప్రాంతం ఉండటంతో వేరే ప్రాంతాలలో పట్టిన కోతులను ఈ ప్రాంతాలలో వదిలేయడంతో వీటి సంఖ్య భారీగా పెరిగిపోతుంది. ఈ కోతుల సమస్యకు పరిష్కారం అనేది లభించట్లేదు అని బాధితుల ఆక్రోషణ. ప్రభుత్వాలు సంబంధిత అటవీ శాఖ స్పందించి గ్రామాలలో ఉన్న కోతులను అటవీ ప్రాంతంలోకి తరలించాలని గ్రామాలలో ప్రజలు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## దోమలు నివారణకు పాకల గూడెం పంచాయతీలో పాగింగ్...

**సత్తుపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**



సత్తుపల్లి మండలం పాకలగూడెం గ్రామపంచాయతీ లో సర్పంచ్ ధారావత్ సునీత, ఉప సర్పంచ్ చిన్నశెట్టి మాధవరావు, ల ఆధ్వర్యంలో ఆదివారం దోమల నివారణకు పాగింగ్ చేపిస్తూ ప్రత్యేక చర్యలు చేపట్టారు. పంచాయతీలోని పలు వీధులలో దోమలు విపరీతంగా ఉండటంతో దోమకాటు మూలంగా వివిధ రకాల వ్యాధులు చోకే ప్రమాదం ఉన్న దృష్ట్యా ముందు జాగ్రత్తగా ప్రజల ఆరోగ్యం ముఖ్యంగా దృష్టిలో ఉంచుకొని ఈ దోమల నివారణ చర్యలను పంచాయతీ పాలకవర్గం చర్యలు చేపట్టింది. పంచాయతీలోని చిన్నపాకల గూడెం ,పెద్ద పాకల గూడెం, సత్యనారాయణపురం, గ్రామాల్లోని అన్ని వీధులలో దోమల నివారణకు పాగింగ్ (పొగ) కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ ఉప సర్పంచ్లు ధారావత్ సునీత, చిన్నశెట్టి మాధవరావులు తెలిపారు.పాగింగ్ చేసే సమయంలోపంచాయతీలోని అయ వీధుల్లో ప్రజలు సహకరించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సర్పంచ్, ఉప సర్పంచ్ లు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే నన్ను గెలిపిస్తాయి

**- నేను పార్టీ నాయకుడిని కాదు సేవకుడిని..**

**కల్లూరు, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు కౌన్సిలర్ గా బి.ఎస్.ఆర్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదేశాలతో, మాజీ జెడ్పిటిసి లక్కినేని రఘు, సహకారంతో నుండి హనుమ తండా, లక్ష్మా తండా గన్యా తండా గ్రామాలకు నేను నాయకుడిగా కాదు సేవకుడుగా పని చేస్తానని నా మీద నమ్మకంతో పార్టీ మీద అభిమానంతో టిఆర్ఎస్ పార్టీకి మీ పవిత్రమైన ఓటు వేసి గెలిపించాలని ప్రచారంలో దూసుకుపోతున్నారు.



ఎంతో వెనకబడి ఉన్న మన గిరిజన తండాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ గా నాకు మీరు దీవించగలరని ప్రచారంలో ఓటర్లకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ జూనియర్ లెక్చరర్స్‌కి టీజీవోస్ సభ్యత్వం

**ఖమ్మం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**



గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి. లింగానాయక్ ఆధ్వర్యంలో ఏలూరి శ్రీనివాసరావు రాష్ట్ర అధ్యక్షులు టీజీఈజెఎసి సెక్రెటరీ జనరల్ నాయకత్వంలో టీజీవో అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి, సమక్షంలో ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ప్రాథమిక సభ్యత్వం అందజేశారు. ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు కళావతి, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్,అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ట్రెజరర్ రామారావు, ఉపాధ్యక్షులు స్రవంతి జాహ్నవి ప్రసాద్ ప్రవీణ్ కుమార్ శాంతి ప్రియ గారు ఐలేశ్వర్ రవి నరేష్ కుమార్ మాధవి నజియా, లావణ్య, ఈశ్వరి, లహరి ప్రియ, ఉష, అనూష, మోనిక, జిల్లాలోని 60 మంది జూనియర్ లెక్చరర్స్ సభ్యత్వని తీసుకున్నారు తీసుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. లింగా నాయక్ మాట్లాడుతూ జూనియర్ లెక్చరర్స్ సమస్యల పరిష్కారానికి టీజీవో సహకరించాలని, సీనియారిటీ, పే ప్రొటెక్షన్, స్పౌజ్ ఎంప్లాయిస్ ఓడి విషయంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ సభ్యత్వం పొందిన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో టిజిఓ కోశాధికారి సూరంపల్లి రాంబాబు, టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, హౌస్ బిల్లింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రియదర్శినిలో రెట్రో థీమ్‌తో ఫుడ్ ఫెస్టివల్ సందడి

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**

ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స విభాగాల ఆధ్వర్యంలో రెట్రో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ, విద్యార్థినులు విద్యతో పాటు సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడం వారి సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని , ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినులలో నాయకత్వ లక్షణాలను, బృందపనితనాన్ని, సృజనాత్మకతను పెంపొందిస్తాయి. అలాగే మన భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి, ఆహార వైవిధ్యాన్ని తెలుసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు.ప్రిన్సిపాల్ డా. బి. గోపాల్ మాట్లాడుతూ, సి ఎస్ ఎం , ఏ ఐ డి విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన



రెట్రో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా, విజయవంతంగా జరగడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ ,సి ఎస్ ఎం , ఎ ఐ డి విభాగాధిపతి ఎం వెంకటేశ్వరరావు, కళాశాల విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## కనకదుర్గ ఆలయంలో చండీహోమం, వేలం ఏర్పాట్లు

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:**



కేశవాపురంజగన్నాధపురంలోని కనకదుర్గ (పెద్దమ్మగుడి) ఆలయంలో ఆదివారం నాడు పౌర్ణమి సందర్భంగా ఖిచండీహోమంఖి నిర్వహించారు. 21 మంది దంపతులు పాల్గొన్నారు.హోమం తర్వాత ప్రసాదం అన్నదానం జరిగింది.వేలం: ఆలయం తరఫున ఫిబ్రవరి 6 (మంగళవారం) మధ్యాహ్నం 2 గంటల నుండి వివిధ షాపు లీజు హక్కులు, చీరల అమ్మకం కోసం సీల్డ్ టెండర్/బహిరంగ వేలం నిర్వహించనున్నారు. వివరాలకు ఆలయ కార్యాలయాన్ని సంప్రదించాలి.

## కేసీఆర్‌పై సిట్ విచారణ రాజకీయ ప్రతీకారం

**- బీఆర్ఎస్ పార్టీ జిల్లానేత యల్లంకి సత్యనారాయణ**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 1:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో చేపట్టిన సిట్ విచారణ రాజకీయ ప్రతీకారానికి అద్దం పడుతుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ అన్నారు. కేసిఆర్ పై సిట్ విచారణను నిరసిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బీఆర్ఎస్ శ్రేణులు ప్రధాన రహదారిపై ప్రదర్శన అనంతరం చంద్రుగొండ క్రాస్ రోడ్ లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా యల్లంకి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత కేసీఆర్‌పై అక్రమ కేసులను యావత్ తెలంగాణ ప్రజలు నిరసిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలు ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటుగా మారుతున్నాయన్నారు. కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కొనలేక, ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణను చూసి తట్టుకోలేక ప్రభుత్వం కేసుల పేరుతో విచారణ నాటకాన్ని మొదలు పెట్టిందన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ



వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ పేరును ఆయుధంగా మలుచుకోవటం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఉద్యమ నాయకుడిని నిందల బాటలో నెట్టే ప్రయత్నం చేయడం ప్రభుత్వ రాజకీయ దివాళాకోరుతనానికి పరాకాష్ఠ అని అన్నారు. ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి, రెండేళ్లు గడుస్తున్నా హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇది ప్రజలను మోసం చేయడమేనని ఆరోపించారు. రాబోయే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుండెపుడి ఉప సర్పంచ్ బాదావత్ నరేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు యదళ్లపల్లి వీరభద్రం, దుద్దుకూరి కృష్ణప్రసాద్, తాళ్లూరి రామారావు , గుమ్మడి వెంకటేశ్వర్లు, పదిమల రాంబాబు, బోడా భోజ్యా, రామకృష్ణ పోతురాజు రామారావు, బుడిపూడి ప్రభాకర్, మోదుగు నరసింహారావు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

**- పాల్గొన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర...**

**లక్షీ మదేవిపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, బి ఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు నేతృత్వంలో మాజీ మంత్రి కొత్తగూడెం ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధకులు మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు అక్రమ సిట్ విచారణ ను రద్దు చేయాలని సిట్ విచారణకు వ్యతిరేకంగా బి ఆర్ఎస్ లక్షీ మదేవి పల్లి మండలం అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీకి వెళ్తుండగా లక్షీ మదేవి పల్లి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం జరిగినది. ఈ అరెస్టులను పూర్తిగా వ్యతిరేకిస్తూ ఈ ప్రజాస్వామ్య వ్యతిరేక



విధానాలను ఈ ప్రభుత్వ మొండి వైఖరి పట్ల పూర్తి అసహనం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు పాషా, ప్రశాంతినగర్ ఉపసర్పంచ్ ఎర్రబడి శ్రీను, మాజీ సర్పంచులు కోరమ్ చంద్రశేఖర్, తాడూరి రజాక్, బి ఆర్ఎస్ నాయకులు పొదిలి వెంకటాచలం ( చిన్న), తంబళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ సమీర్ కుటుంబానికి అండగా నిలిచిన మోటర్ అసోసియేషన్స్

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**

పాల్వంచ పట్టణంలో గత నెల జనవరి 1వ తేదీన బైక్‌పై వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సయ్యద్ సమీర్ (వయసు ..) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ జనవరి 27వ తేదీన మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన పాల్వంచ మోటర్ అసోసియేషన్స్ సభ్యులు, ఆదివారం నాడు సయ్యద్ సమీర్ కుటుంబ సభ్యులకు రూ. 51,500/ (యాభై ఒక వేల ఐదు వందల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ,



ఇలాంటి బాధాకర ఘటనల్లో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయాన్ని అందిస్తామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోటర్ అసోసియేషన్స్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి తీరని అన్యాయం

**- పిడియస్‌యూ జిల్లా అధ్యక్షులు వీరభద్రం**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**

కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి 1,39,289 కోట్ల నిధులు కేటాయించారని, మొత్తం కేంద్ర బడ్జెట్ 53.47 లక్షల కోట్లలో 2.6 శాతం మాత్రమే విద్యారంగానికి కేటాయించి తీరని అన్యాయం చేసారని పిడియస్ యూ జిల్లా అధ్యక్షులు వీరభద్రం ఆరోపించారు. పాఠశాల విద్యకు 78,572 కోట్లు, ఉన్నత విద్యకు 50,078 కోట్లు కేటాయించారు. సమగ్ర శిక్ష అభియాన్ పాఠశాల విద్యకు 41,250 కోట్లు కేటాయించగా ఆ పథకం లక్ష్యం నెరవేరదు, ఈ బడ్జెట్ కేటాయింపులతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో, విద్యాసంస్థల్లో లింగ, సామాజిక అంతరాలు మరింత పెరిగిపోతాయి. అంగన్వాడీలు, పీఎంశ్రీ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, మధ్యాహ్న భోజనానికి నిధులు ఏమాత్రం సరిపోవు, టాయిలెట్స్ ,మంచినీరు, వంటి మౌలిక సదుపాయాల కల్పన కూడా అసాధ్యం. నూతన జాతీయ విద్యా విధానం 2020 లక్ష్యంలో భాగంగా బడా, బహుళ జాతి కార్పోరేట్ కంపెనీల అవసరాలకు ఉపయోగపడే మానవ వనరులను సృష్టించేందుకు విద్యలో ఏఐ ఇంటిగ్రేషన్, డిజిటల్ ఇన్ ఫ్రా, స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు, వృత్తి, నైపుణ్య కోర్సుల పేరుతో నూతన ప్రణాళికలు పరిచయం చేసి ఆయా కోర్సులకే అధిక బడ్జెట్ కేటాయించారు. ఈ విధానాలు కార్పోరేట్



కంపెనీలకు మేలు చేసేవి, కొఠారి కమీషన్ సిఫారసుల మేరకు దేశ జీడీపీలో 6 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలి, ప్రభుత్వ విద్యాసంస్థల్లో డ్రాపౌట్స్, లెర్నింగ్ గ్యాప్స్ రోజురోజుకూ మరింత పెరిగిపోతున్నాయి , ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేరు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు, యూనివర్సిటీలలో పరిశోధనలకు నిధులు సరిపోవట్లేదు. కేంద్ర యూనివర్సిటీలు మౌలిక సదుపాయాలు లేక కునారిల్లుతున్నాయి. 10 వేలు మెడికల్ సీట్లు పెంచుతున్నట్లు ప్రకటించినప్పటికీ ఎన్టీఏ నిర్వహించే హేతుబద్ధత లేని జాతీయస్థాయి వైద్య పరీక్ష నీట్ పట్ల సామాన్య ప్రజలు విశ్వాసం కోల్పోయారు, వైద్య విద్య సంపన్నవర్గాలకే పరిమితమైంది. ఎయిమ్స్, ఐఐఎం, ఐఐటీ లు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలి. పీఎం ఉష పథకం కింద మంజూరైన ఇంటిగ్రేటెడ్ లేడీస్ హాస్టల్స్ నిర్మాణం బడ్జెట్ లేక మధ్యలోనే ఆగిపోయాయి, డిజిటల్ విద్యనందించాలనే కేంద్రం తీసుకునే నిర్ణయాలు గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థుల మధ్య డిజిటల్ డివిజన్ కు కారణమవుతుంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సౌకర్యాలు లేమితో వెనుకబాటు గురవుతున్నారు. గతంలో విద్య రంగానికి కేటాయించిన బడ్జెట్లోనూ 20 నుంచి 30 నిధులు ఖర్చు చేయలేదు. బడ్జెట్ కేటాయింపులు పేపర్లకే పరిమితం అవుతోంది, ఖర్చు చేయట్లేదు. మరోసారి కేంద్ర ప్రభుత్వం విద్యా రంగానికి తీవ్ర అన్యాయం చేసింది.

## అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం

**రుద్రంపూర్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**

తెలంగాణ జాతి పిత, కోట్లాదిమంది తెలంగాణ ప్రజల ఆరాధ్యుడు గౌరవనీయులు కేసీఆర్ పై రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాపు కృష్ణ, గూడెల్లి యాకయ్య, పూల రవీందర్ అన్నారు. సిట్ నోటీసుల పేరుతో కెసిఆర్ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ఆడుతున్న నాటకాలను ప్రజలందరూ గమనిస్తున్నారనేది



మరిచిపోవద్దు. మొన్న హరీష్ రావు కి, ఆ తరువాత కేటీఆర్కి, ఈరోజు తెలంగాణ జాతిపిత కెసిఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. ఇలాంటి రాజకీయ వేధింపులతో మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందవచ్చని భావించడం రేవంత్ రెడ్డి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి చరిత్రను సృష్టించినవాడు కేసీఆర్ అయితే, తెలంగాణ రాష్ట్ర పరువు తీస్తూ ఆ చరిత్రను మలినం చేయాలని చూస్తున్న చరిత్రహీనుడు తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అన్నారు. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదు.. తెలంగాణ సమాజమంతా కేసీఆర్ వెంటే ఉన్నది.. ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రుద్రంపూర్ గ్రామ పంచాయతీ లో అంబేద్కర్ విగ్రహం దగ్గర కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంచి బుద్ధి ఇవ్వాలని అంబేద్కర్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, రుద్రంపూర్ మండలాల అధ్యక్షులు యాకయ్య , గడప రాజయ్య వైస్ ప్రెసిడెంట్ టీబీజీకేఎస్, మాజీ సర్పంచులు, గుమ్మడి సాగర్, పూల రవీందర్, ఆంజనేయులు, యూసుఫ్, ఉమర్, రవి తదితర ముఖ్య నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.

## బిఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు

**కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుపై సిట్ విచారణను వ్యతిరేకిస్తూ కొత్తగూడెంలో బిఆర్ఎస్ నాయకులు కొత్తగూడెంలో బైక్ ర్యాలీని ఆదివారం నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా కోడ్ ఉల్లంఘించినందుకు బిఆర్ఎస్ లోని నేతలపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లుగా కొత్తగూడెం వన్ టౌన్ సీఐ కరుణాకర్, త్రీటౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.




## దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా లాప్ టాప్స్, ట్యాబ్స్

**- అన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరణ: డిడబ్ల్యూఓ**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**



విద్యను అభ్యసించే దివ్యాంగ విద్యార్థులకు లాప్ టాప్స్/టాబ్స్ సహాయ ఉపకరణముల కొరకు అన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనిన చెప్పారు. జిల్లాలో డిగ్రీ లేదా తత్సమాన కోర్సులు, పి.జి, పి.హెచ్.డి. అభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థులు అంధులు, బధిరులు, శారీరక దివ్యాంగులకు తెలంగాణ వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్, హైదరాబాదు వారి ద్వారా సహాయ ఉపకరణములు ల్యాప్ టాప్స్, టాబ్స్ కొరకు అన్లైన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 10 వరకు పొడిగించనైనది. అర్హులైన వారు ఇట్టి అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని, అన్లైన్ ద్వారా దరఖాస్తు చెయ్యాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనీనా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు. ఇతర వివరాలకు 6301981960, 8331006010 నంబర్లను సంప్రదించగలరు.

## అంతర్గత పోస్టుల భర్తీకి రాతపరీక్ష...

**కొత్తగూడెం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**



సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న జూనియర్ ఎగ్జిక్యూటివ్(ఈ ఎం) ఈ1గ్రేడ్, జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ (ఈ1గ్రేడ్) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము రోజున సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. జూనియర్ఎ గ్జిక్యూటివ్ (ఈ ఎం) (ఈ1గ్రేడ్) ˇ33 ఖాళీ కు గాను అర్హులయిన ఖ31ఖ మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, ఖ26ఖ మంది అభ్యర్థులు హాజరయ్యారు. జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ (ఈ1గ్రేడ్)ˇ16 ఖాళీలకు గాను అర్హులయిన ఖ39ఖ మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, ఖ 36 ఖ మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ , పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్), వెల్ఫేర్, సిఎస్ఆర్ సెక్యూరిటీ జి.వి.కిరణ్ కుమార్ , జిఎం(పర్సనల్) ఈఈ ఆర్సి ఏ.జే.ఎం మురళీధర రావు, హెచ్ఓడి (విజిలెన్స్) పి.రాజీవ్ కుమార్ లు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ మరియు సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం(పర్సనల్), వెల్ఫేర్, సిఎస్ఆర్ సెక్యూరిటీ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ ఆర్సి ఏ.జే.ఎం మురళీధర రావు, హెచ్ఓడి(విజిలెన్స్) పి.రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, విజిలెన్స్ ఆఫీసర్లు బి.సమ్మయ్య, కే.రామకృష్ణ, సీనియర్ పిఓ పి.కాంతారావు, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు, విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది, రిక్రూట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# “చివరి మజిలీ”కి సమస్యలెన్నో...

**- గోధుమ వాగు స్మశానవాటికలో అన్ని సమస్యలే**

**- 40 టేకు చెట్లు నరికివేత**

**- కానరాని కార్పొరేషన్ సిబ్బంది**

**- చోద్యం చూస్తున్న అటవీ అధికారులు**

**- చొరవ చూపాలంటున్న పట్టణ ప్రజలు**



**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

ఆప్తులు.. బంధుమిత్రులు.. సన్నిహితులు.. కుటుంబ సభ్యులు.. తమకు తెలిసినవారు.. ఇలా ఎవరైనా కాలం చేస్తే వారికి అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన చివరి మజిలీ ఇప్పుడు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. తమ వారు గతించిన వారి జ్ఞాపకాలు అలాగే ఉండాలని హిందూ స్మశాన వాటికలో ఆయా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించేందుకు నానా యాతన పడుతున్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు స్మశాన వాటికను సైతం అక్రమార్కులు వదలడం లేదని స్మశాన వాటికలో అక్కడక్కడ ఉన్న టేకు చెట్లను సైతం నరికేసుకుని ఎత్తుకెళ్లుతున్నట్లు తెలుస్తోంది..

## - అక్రమార్కులకు కల్పవృక్షంగా...

భద్రాద్రి కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న హిందూ స్మశాన వాటిక అక్రమార్కులకు కల్పవృక్షంగా మారింది. ప్రజల పన్నులతో లక్షల వెచ్చించి నూతన స్మశాన వాటికను నిర్మించినప్పటికీ దాన్ని ప్రజలకు ఉపయోగపరంగా ఏర్పాట్లు చేయవలసిన కార్పొరేషన్ సిబ్బంది స్మశాన వాటికను గాలికి వదిలేయటం వెనుక ఉన్న కారణాలు ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. స్మశాన వాటికను ఎంతో సుందరంగా నిర్మించినప్పటికీ ప్రారంభోత్సవం ఎందుకు చేయలేదో పట్టణ ప్రజలకు అదొక చిదంబర రహస్యంగా మారింది. నూతన స్మశాన వాటికలో సుందరీకరణ నేపథ్యంలో అనేక టేకు చెట్లు మరియు క్రోటన్ మొక్కలు వేయగా నేడు చెత్త చెదారంతో అంద హీనంగా కనబడుతుంది. స్మశాన వాటిక ప్రాంగణంలో ఉన్న సుమారు 40 టేకు చెట్లు నరికి వేస్తున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం ప్రజలను విస్మయానికి గురిచేస్తుంది. భారీ సైజులో ఉన్న టేకు చెట్లను యంత్రాలతో నరికి తరలించినప్పటికీ ఆ విషయం అధికారులకు ఈనాటికీ తెలియకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

## - చోద్యం చూస్తున్న అటవీ అధికారులు

టేకు చెట్లు మాయ వెనుక అధికారుల హస్తం ఉన్నట్లు పట్టణ ప్రజలు గుసగుసలాడుతున్నారు. భారీ సైజులో ఉన్న టేకు చెట్లను నరికి వేస్తున్నప్పటికీ అటువైపు కన్నెత్తి చూడని ఫారెస్ట్ సిబ్బందిపై ప్రజలకు అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ఫారెస్ట్ సిబ్బంది లేక మున్సిపల్ శాఖలో ఎవరో ఒకరి ప్రమేయం లేకుండా భారీ సైజులో ఉన్న 40 టేకు చెట్లను నరికి తరలించడం సాధ్యం కాదని ఆ ప్రాంత ప్రజలు



వాపోతున్నారు. అనునిత్యం ఎక్కడ చెట్లు నరికిన పసిగట్టే ఫారెస్ట్ సిబ్బంది స్మశాన వాటికలో జరిగిన లక్షలాది రూపాయల కుంభకోణం పసిగట్టపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏంటని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. అక్రమార్కులు చెట్లను రాత్రి వేళల్లో నరుకుతున్నప్పుడు పసిగట్టి పర్యావరణాన్ని కాపాడిసిన ఫారెస్ట్ సిబ్బంది ఇప్పుడు ఏం సమాధానం చెప్తారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## - కానరాని కార్పొరేషన్ సిబ్బంది

ఇదిలా ఉంటే లక్షలు వెచ్చించి నూతన స్మశానవాటికను నిర్మించినప్పటికీ దాన్ని వాడుకలోకి ఎందుకు తీసుకురాలేకపోతున్నారని, దీనికి అధికారులు సమాధానం చెప్పాలని కొత్తగూడెం పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. నూతన స్మశాన వాటికలో క్రిమేషన్ కొరకు ఏర్పాటు చేసిన ఇనుప కడ్డీలను సైతం అక్రమార్కులు తవ్వి తీసుకెళ్లిన ఇప్పటివరకు దానిపై ఎటువంటి చర్యలు తీసుకుపోవటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన అనేక పరికరాలు సైతం అక్రమార్కులు మాయం చేశారని ఆరోపణలు వినపడుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు కొత్తగూడెం శాసనసభ్యులు స్మశాన వాటిక పై ప్రత్యేక దృష్టి సారించి అక్రమార్కుల భరతం పట్టాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. కుటుంబ సభ్యులు ఎవరైనా చనిపోతే క్రిమేషన్ నిర్వహించుటకు సరైన సౌకర్యాలు లేక ప్రజలు బాధపడుతున్నారని ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర విడనాడి నూతన స్మశాన వాటికను శుభ్రపరిచి వాడుక లోకి తీసుకురావాలని ప్రజలు ఆకాంక్షి స్తున్నారు.

## - అక్రమాలపై చర్యలు చేపడతాం : కమిషనర్ సుజాత...

నూతనంగా నిర్మించిన స్మశానవాటికలో జరుగుతున్న అవకతవకలపై వార్త ప్రతినిధి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాతను వివరణ కోరగా తనకు స్మశాన వాటిక గురించి సమాచారం తెలియదని వెంటనే తమ సిబ్బందితో మాట్లాడి జరిగిన అక్రమాలపై చర్యలు చేపడతానని చెప్పారు. అదేవిధంగా ఉన్నతాధికారులకు నూతన స్మశాన వాటిక లో ఉన్న సమస్యలు వివరించి ఉపయోగంలోకి తీసుకొచ్చేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

## - మాకు దీనిపై అవగాహన లేదు: ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్

నూతన స్మశాన వాటికలో టేకు చెట్ల నరికివేతపై ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్ ను వార్త ప్రతినిధి ప్రశ్నించగా తనుకు దానిపై అవగాహన లేదని తెలియపరిచారు. స్మశాన వాటిక స్థలం మున్సిపల్ కార్పొరేషన్ ఆధీనంలో ఉందని అందువల్ల తాము ఏమి చేయలేకపోయామని వాపోయారు. తాను లీవ్ లో ఉన్నానని ఆ ఏరియా బీట్ ఆఫీసర్ రాంప్రసాద్ ను సంప్రదించవలసిందిగా కోరగా వార్త ప్రతినిధి ఫోన్ చేసినప్పటికీ రాంప్రసాద్ స్పందించకపోవడం అనుమానాలకు గురిచేస్తుంది. చెట్ల నరికివేత ను అరికట్టాల్సిన ఫారెస్ట్ అధికారులే నిస్సిగ్గుగా ఇది మా పరిధిలో లేదని బహిరంగంగా చెప్పడం ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇప్పటికైనా ఫారెస్ట్ సిబ్బంది మొద్దు నిద్ర విడనాడి అక్రమంగా టేకు చెట్లను నరికిన అక్రమార్కులపై దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

# కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని ఖండించిన బీఆర్ఎస్ నేతలు

**- జగన్నాథపురంలో నిరసన, సీఎం బొమ్మ దహనం**

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచ మండల కేంద్రంలోని జగన్నాథపురంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీకి రోజు రోజుకీ ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, వారి కుటుంబ సభ్యులను సిట్ విచారణ పేరుతో వేధించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో రాజకీయ నాయకులకు సంబంధం ఉండదని పార్లమెంట్ సాక్షి గా దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ స్పష్టం చేసినప్పటికీ, సిట్‌ను



రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఎలాంటి ఫిర్యాదు లేకుండా, ఆధారాలు చూపకుండా నోటీసులు జారీ చేయడం రాజకీయ వేధింపులకే నిదర్శనమని అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాలు కైవసం చేసుకుంటుందనే అక్కసుతోనే తెలంగాణ సాధించిన కేసీఆర్ నోటీసులు ఇస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి, కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ సిట్ విచారణ నాటకమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరస్వతి ఈశ్వరి, ప్రభాకర్ రెడ్డి, రమేష్, సుధాకర్, లక్ష్మీ మ్మనారాయణ, వంశీ, శ్రీను, రమేష్, శేఖర్ కుమార్, రాజు తదితర బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# విద్య జీవితాన్ని మార్చే ఆయుధం

**- “పది” విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులు**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**

విద్య జీవితాన్ని మార్చే ఆయుధం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆదివారం జిల్లాలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 షెడ్యూల్డ్ కులాల వసతి గృహాలలో 10వ తరగతి చదువుతున్న 212 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులను కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించి, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్య అనేది జీవితాన్ని మార్చే ప్రధాన ఆయుధమని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సూచించారు. 10వ తరగతిలో వచ్చే మార్కులు మాత్రమే జీవిత విజయానికి కొలమానం కాదని, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి సమాజంలో స్థిరపడినప్పుడే నిజమైన విజయాన్ని పొందినట్టు అవుతుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వము ఎస్సీ విద్యార్థుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వార్డెన్ల సూచనలను పాటిస్తూ నిరంతర కృషితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ ప్రేరణ, శిక్షణ తరగతుల ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగి, మెరుగైన విద్యా ఫలితాలు సాధించేందుకు దోహదపడుతాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం సబ్జెక్టు నిపుణులు విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలకు సంబంధించిన ముఖ్యమైన బోధన అంశాలపై శిక్షణ అందించారు. ప్రతి సబ్జెక్టులో ముఖ్యమైన అధ్యాయాలు, ప్రశ్నల రూపకల్పన, సమయ నిర్వహణ, పరీక్షలలో మార్కులు ఎలా సాధించాలి అనే అంశాలపై వివరంగా బోధించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ, పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించే విధంగా మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎ. శ్రీలత, సహాయ సంక్షేమ అధికారులు కొప్పుల హనుమంతరావు, సిహెచ్. అక్షయ్, జిల్లాలోని వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆర్.వి.ఆర్. ప్రసాద్, నరసింహారావు, సాయి చరణ్, నాగలక్ష్మి మ మరియు బోధన సిబ్బంది తారాచంద్, మోహన్ రావు, దస్తగిరి, బి.వి.ఎల్. కుమార్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## తల సేమియా పిల్లల కొరకు రక్తదాన శిబిరం

**ఖమ్మం వైద్య విభాగం, ప్రభాతవార్త:**

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో తల సేమియాపిల్లల కోసం రక్త దాన శిభిరం ఏర్పాటు చేశారు. ఆదివారం 27వ డివిజన్ శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి గుడి దగ్గర తల సేమియా పిల్లల కొరకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ అండ్ ఫౌండర్ డాక్టర్ పి సంపత్ కుమార్, రాష్ట్ర చైర్మన్ చింతపల్లి వెంకటేశ్వర్లు సలహాల మేరకు ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ వాకా నవీన్ కుమార్ బ్లడ్ డొనేషన్ క్యాంపు (రక్తదాన శిబిరం) ను ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి జాగృతి హాస్పిటల్ చైర్మన్ డిస్టిక్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్స్ సర్వీసెస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ , డాక్టర్ అరుణ్ మరియు స్థానిక 27వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డ నగేష్ పాల్గొని ప్రారంభించారు . ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులు అభినందించారు . ఈ రక్తదాన శిబిరా క్యాంపులో 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ధనల రమణ , నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సూర్యాపేట జిల్లా వైస్ చైర్మన్ నవీలే నాగయ్య , ఉమెన్ పోర్టు జనరల్ సెక్రెటరీ బర్పటి సునీత , సూర్యాపేట జిల్లా చైర్మన్ అంతటి పుష్ప తదితరులు పాల్గొన్నారు .






## ముందస్తు అడ్మిషన్లు సరైనది కాదు

### - విద్యార్థి సంఘాల ఆందోళన

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

ముందస్తు అడ్మిషన్లు చేయటం సరైంది కాదని ఇటువంటి చర్యలను మానుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనకు దిగాయి. దొరేపల్లి అంచనా హాల్ వద్ద ఏర్పాటుచేసిన అడ్మిషన్ల ప్రక్రియ ను అడ్డుకున్నారు. కొన్ని యూనివర్సిటీలు ముందస్తుగా అడ్మిషన్ల కోసం ఏజెన్సీలను ప్రోత్సహించడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ఐ, పిడి ఎస్ యు, మాస్ లైన్ పిడిఎస్ యు, తదితర విద్యార్థి సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## పార్వతీరెడ్డికి ప్రతిష్టాత్మక "బిటానికా" అవార్డ్

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి1, ప్రభాతవార్త:**



ఈ విద్యాసంవత్సరానికి గాను బ్రిటానికా ఎడ్యుకేషన్ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఖిది లీడర్స్ కట్ఖి అవార్డ్ కి హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఆర్. పార్వతీ రెడ్డి ఎంపికై ఈ నెల 31వ తారీఖున పూనే లో నిర్వహించిన అవార్డ్ ఫంక్షన్లో అవార్డ్ అందుకున్నారు. బ్రిటానికా ఎడ్యుకేషన్ వారు దేశవ్యాప్తంగా ఖిది లీడర్స్ కట్ఖి కోర్స్ పూర్తిచేసిన ప్రిన్సిపల్స్ ను ఎంపిక చేశారు. అందులో భాగంగా హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఆర్. పార్వతీ రెడ్డి ని సన్మానించి అవార్డ్ ను అందజేశారు. ఈ సందర్భంగా హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్ అభినందలు తెలియజేశారు.

# అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండించిన ఖమ్మం జిల్లా టీడీపీ నాయకులు

### - నిరసన ర్యాలీ, అంబేద్కర్ విగ్రహానికి పత్రం అందించిన టిడిపి నాయకులు

**ఖమ్మం అర్బన్,ఫిబ్రవరి1(ప్రభాతవార్త):**





తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసిపి మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఖమ్మం జిల్లా టిడిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు, హడ్ హాక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్,వడ్డేం విజయ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జాతీయ నాయకుడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుని అసభ్యకరమైన మాటలతో మాట్లాడిన అంబటి రాంబాబును కఠినంగా శిక్షి ంచాలని, సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఇలా తిట్టడం అనేది గోరాతి ఘోరమైన చర్య ఇలాంటి వారిని ఉపేక్షి ంచేది లేదనీ అన్నారు.ప్రతిపక్ష హోదా కూడా లేని వైసిపి నేతలు ఇలా గుండాల వలే ప్రవర్తించడం సరికాదని అన్నారు.రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజమే కానీ వ్యక్తి నీ ఉద్దేసిస్తూ వ్యక్తిగతంగా మాట్లాడడం అత్యంత హేయమైనదని అన్నారు.ఒక బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసిన వ్యక్తి ఇలాంటి "బూతు పురాణం" అందుకోవడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. ఇది తెలుగు రాజకీయ సంస్కృతిని దిగజార్చేలా ఉంది గౌరవప్రదమైన పదవిలో ఉన్న వ్యక్తిపై బహిరంగంగా బూతులు మాట్లాడటం రాజ్యాంగాన్ని అవహేళన చేసి వ్యవస్థలను అగౌరవపరచడమే అని అన్నారు.ప్రజల మధ్య విద్వేషాలను ప్రేరేపించేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసభ్య పదజాలంతో మాట్లాడటం చట్టరీత్యా నేరం. సమాజంలో ఇలాంటి ధోరణిని పునరావృతం కాకుండా అరికట్టాలంటే ఇలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.రెండేళ్లయినా పిచ్చి కుక్కల్ని ఇంకా మొరగనిస్తున్నందుకు,ఇలాంటి నాయకులను, ఇంకా సమాజంలో తిరగనిస్తున్నందుకు, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ , చాలా సీరియస్ గా అలోచించి, నిర్ణయాలు తీసుకోవాలనీ లేదా రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చి, అల్లర్లు సృష్టించి, అభివృద్ధిని అడ్డుకొని పారిశ్రామిక పెట్టుబడి దార్లను వెనక్కు వెళ్ళేటట్లు చేసి, రాష్ట్రపతి పాలనా దిశగా రాష్ట్రాన్ని తీసుకెళ్లాలని, ఆ దుర్మార్గుల ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అనంతరం టిడిపి కార్యాలయం నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీగా బయలుదేరి స్థానిక జిల్లా పరిషత్ వద్దగల అంబేద్కర్ గారి విగ్రహం వద్దకు చేరుకొని రాజ్యాంగ పరిరక్షణ కోసం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించేశారు, నిరసనగా రాస్తారోకో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తా సీతయ్య, మందడపు సుధాకర్, వాసిరెడ్డి భాస్కరరావు, గుండెపిన్నీ నాగేశ్వరరావు, పెనుగొండ ఉపేందర్, నల్లమల శ్రీనివాస్, మునగపాటి సంపత్, తలపనేని జయరాం, ఓర్సు కృష్ణ, తాడిశెట్టి స్వాతి, మంగమ్మ, పావని, లావణ్య, కందిబండ నరసింహారావు, చింతనిప్పు నాగేశ్వరరావు, కూచిపూడి జై, కృష్ణ ప్రసాద్, కృష్ణమాచారి, కొలికొండ మురళి, కాసాని బ్రహ్మం, ఎల్లంకి నరసింహారావు, చావా నరేందర్, కోవెలమూడి జగదీష్, ఎర్నం జేమ్స్, వాడపల్లి బిక్షపతి, నారాయణ, శ్రీనివాస్, కర్నాటి సీతారాములు, తదితరులు పాల్గొన్నారు

## గిరిజన దర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

### - ఐటీడీఏ పీఓ బి.రాహుల్



**భద్రాచలం ప్రభాతవార్త:** సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## ఫిబ్రవరి 28 వరకు సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షాలు అమలు: పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అంక్షాలు అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలుల్లో ఉన్నందున అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు,జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అదేవిదంగా సోషల్ మీడియాలో అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే సిటీ పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు అని తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు .ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సిటీ పోలీసు యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు.

## దివ్యాంగుల హర్షం

**ఖమ్మం గాంధీ చౌక్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**



దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం త్రీ వీల్స్ మోటార్ వెహికిల్స్ అందించి ఆదుకున్నందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఖమ్మం జిల్లా దివ్యాంగుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంచం ఉప్పలయ్య హర్షం వ్యక్తం చేశారు. 28 డివిజన్ ప్రకాష్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ దివ్యంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య కి ధన్యవాదములు తెలుపుతూ ఖమ్మం జిల్లా దివ్యాంగుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంచం ఉప్పలయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 28 డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మి వెంకన్న పాల్గొని దివ్యంగుల హార్దిక అభివృద్ధి కొరకు కృషి చేస్తూ, గత ప్రభుత్వం 10 సంత్సరాలలో 64 కోట్లు ఖర్చులు చేస్తే, ఈ ప్రభుత్వం రెండు సంత్సరాలలో 100 కోట్లు ఖర్చు చేసి, శారీరక దివ్యాంగులకు, అంధులకు, బధిరులకు, బ్యాటరీ వీల్ చైర్స్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్స్, హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్ మెంట్, లాప్ టాప్స్ టాబ్స్ ఉచితంగా పంపిణీ చేస్తూ , ఇద్దరు దివ్యంగులు పెళ్లి చేసుకుంటే కల్యాణ లక్ష్మి తో పాటు అదనం 2 లక్షలు అందజేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ దివ్యంగుల సెక్రెటరీ తాటికొండ రమేష్, బోనకల్ మండల అధ్యక్షులు షేక్ ముస్తఫా ఉపాధ్యక్షులు భూపతి, ముదిగొండ అధ్యక్షులు నూకపోగు కోటి , జిల్లా నాయకులు షేక్ జానీ , ప్రకాష్ సాంబయ్య, సుధాకర్, రాజు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టా లేని రైతులకు యూరియా అందేనా..?

**- సిపిఎం నాయకులు దండి రాములు**

అశ్వాపురం, ప్రభాతవార్త పిబ్రవరి 01:




పట్టా లేని రైతులకు యూరియా అందిద్దా అని,దీనికి పరిష్కారం ఎన్నడు అని ,రైతులకు యూరియా ఆన్లైన్లో బుక్ చేసుకునే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని సిపిఎం పార్టీ మండల నాయకులు దండి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం ఎన్నడూ లేని యూరియా కొరత పెరిగిందని ఫలితంగా వ్యవసాయంలో పంటల దిగుబడి తగ్గిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడంలో పట్టాదారులకు, కౌలుదారులకు మాత్రమే యూరియా పంపిణీ చేయడం అంటే పట్టా పాస్ పుస్తకాలు లేని రైతులకు యూరియా ఏ విధంగా అందిస్తారో ప్రభుత్వమే సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుత వ్యవసాయ సాగులో ఏజెన్సీ ప్రాంతంలోని రైతులు ఆన్లైన్ వినియోగం చాలా తక్కువ అని ఆండ్రాయిడ్ ఫోన్లు లేని రైతులే అధికంగా ఉన్నారని వారు ఏ విధంగా ఆన్లైన్లో బుక్ చేసుకుంటారో ప్రభుత్వ పెద్దలే సమాధానం చెప్పాలని వారన్నారు. ప్రస్తుత వ్యవసాయ సాగులో ముందు తరం పెద్దలు ముసలివారు ప్రధమంగా వ్యవసాయం సాగు చేస్తున్నారని వారిలో చాలామందికి చదివే సక్రమంగా రానప్పటికీ ఆన్లైన్లో బుక్ చేసుకోవడం అంటే తీవ్ర గందరగోళానికి లోనవడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి కొరతను నివారించేలా యూరియా దిగుమతులు పెంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.




## పెర్టిలైజర్ యాప్‌ని తక్షణమే రద్దు చేయాలి

**- టిజేఎస్ జిల్లా కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి**

అశ్వాపురం, ప్రభాతవార్త పిబ్రవరి 01:



రైతు పండించే పంటలకు వాడే యూరియా కొనుగోలు చేయాలంటే రైతులు యాప్ డౌన్లోడ్ చేసుకుని యాప్ ద్వారా యూరియా ని బుకింగ్ చేసుకుని ఓటిపి నెంబర్ చెప్తే షాప్ లో యూరియా బస్తాలు ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.చదువురాని రైతులు ఉపాధి కోసం వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతూ ఈ దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితుల నుండి వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకు వెళుతున్న పేద మధ్యతరగతి రైతాంగం ఉపాధి కోసం వ్యవసాయం జీవనాధారంగా బ్రతుకుతున్నవారు, నేటి సమాజంలో నూటికి 50 60 శాతం మంది ఉద్యోగాలు లేక వ్యవసాయమే జీవనాధారంగా పనిచేస్తున్నారని, అక్షర జ్ఞానం లేని ఎంతోమంది రైతులు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారన్నారు .అటువంటి రైతులను యూరియా అందించాల్సిన ప్రభుత్వాలు యాప్ల ద్వారా యూరియా కొనుగోలు చేయడం అంటే రైతు మెడమీద కత్తి పెట్టిన చందంగా ఉన్నదని,యూరియా రైతులకు కావాల్సినంత ఇవ్వలేని లేని పాలకులు యాప్ల ద్వారా వారి అసమర్థతను ఎరువులు అందించలేని స్థితిలో పాలకులు ఉన్నారనేది మనకు అర్థమవుతున్నదన్నారు. దీని ద్వారా వ్యవసాయ రంగం పూర్తిగా దీన పరిస్థితి ఏర్పడబోతున్నదని కావున పెర్టిలైజర్ యాప్ తక్షణమే రద్దుచేసి పాలకులు నేరుగా రైతులకు కావాల్సినంత ఎరువులు అందజేయాలని తెలంగాణ జన సమితి పార్టీ తరుపున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామన్నారు.

## అనుమతుల్లేకుండా అడవుల్లో చెట్ల నరికివేతకు ఫారెస్ట్ అధికారులే బాధ్యులు

**- మణుగూరు మండల రేణుక అక్షర మహిళా**

**మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ**



**మణుగూరు, ప్రభాత వార్త, ఫిబ్రవరి 01:** మణుగూరు మండలం లో ఇసుక ఇసుక లారీలు వెళ్లడం కోసం రహదారి ఏర్పాటుకు అనుమతుల్లేకుండా అడవుల్లో చెట్ల నరికివేతకు ఫారెస్ట్ అధికారులే బాధ్యులు అని వారిపై చర్యలు తీసుకోవాలని మణుగూరు మండల అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ అన్నారు. అదివారం మణుగూరులోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనుమతులు లేకుండా అడవుల్లో భారీ ఎత్తున చెట్లు నరికివేతకు పాల్పడిన వారి పై చర్యలు తీసుకోవడంతో పాటు వారికి సహకరించిన ఫారెస్ట్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు.ఇసుక ర్యాంప్‌ల కోసం బినామీలతో చేతులు కలిపి, ఎలాంటి అనుమతులు లేకుండానే రోడ్లు తీసి దట్టమైన అడవుల్లో వేలాది చెట్లను తొలగించడం ఘోర నేరమని అన్నారు. అడవుల పరిరక్షణ బాధ్యత వహించాల్సిన ఫారెస్ట్ అధికారులు అక్రమాలకు పాల్పడటం ప్రజలకు షాక్‌కు గురిచేస్తోందన్నారు.అటవీ చట్టాలను తుంగలో తొక్కి, ఆదివాసీల ప్రాణ సమానమైన వృక్ష సంపదను నాశనం చేయడంలో ఫారెస్ట్ డివిజనల్ అధికారులు, అటవీ రేంజర్‌లు ప్రేక్షక పాత్ర వహించారని ఆరోపించారు. అనుమతులు ఎవరు ఇచ్చారని, ఏ అధికారుల సంతకాలు ఉన్నాయి అనే అనే ప్రశ్నలకు ఇప్పటివరకు సమాధానం లేదన్నారు.ఇసుక మాఫియాతో కుమ్మక్కై అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఫారెస్ట్ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే మండలి ఆధ్వర్యంలో ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, అవసరమైతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పటి వరకు ఓపిక పట్టాం...

**- ఇక రెండేళ్లు వదిలిపెట్టం...**

**- మా ఆందోళన ప్రజాస్వామ్య బద్ధం**

**- మా నిరసనను ఎలా అడ్డుకుంటారని పోలీసులపై రేగా ఫైర్**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 01 :





ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపుతున్నాం, అడ్డుకోవడానికి చూస్తే మణుగూరులో అగ్గి రాజుకుంటుంది...ఇప్పటి వరకు ఓపిక పట్టాం ...ఇక రెండేళ్లు వదిలి పెట్టం... సిద్ధంగా ఉండండి అంటూ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రేస్ శ్రేణులను గట్టిగా హెచ్చరించారు. బి ఆర్ ఎస్ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి కే సి ఆర్ కు సిట్ నోటీసులు, విచారణ నేపథ్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బి ఆర్ ఎస్ నిరసనలకు పిలుపు నిచ్చింది. ఈ క్రమంలో మణుగూరు లో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం కార్యక్రమానికి రేగా పిలుపు నిచ్చారు. మణుగూరు పట్టణంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తే అడ్డుకుంటాం అంటూ కాంగ్రేస్ శ్రేణులు రోడ్డు పైకి రావటం తో స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఇరు పక్షాలు రోడ్డుకు ఇరువైపులా మోహరించడం తో మణుగూరు సిఐ పాటి నాగబాబు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. తమ పార్టీ నిరసనను కాంగ్రేస్ నాయకులు అడ్డుకుంటున్నారని తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అక్కడికి చేరుకున్నారు. ప్రజాస్వామ్య బద్దంగా నిరసన చేస్తుంటే ఎలా అడ్డుకుంటారంటూ పోలీస్‌లపై ఫైర్ అయ్యారు.మా నిరసన ముగిసే వరకు కాంగ్రేస్ కార్యకర్తలు అక్కడి నుంచి పంపించాలని రేగా డిమాండ్ చేశారు.పోలీస్ వల్ల కాకపోతే తానే ఆపని చేస్తా అంటూ కాంతారావు కర్ర పట్టి కాంగ్రేస్ క్యాడర్ ఉన్న వైపు వెళ్లేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన సి ఐ నాగబాబు రేగాను శాంతింప చేశారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంగ్రేస్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పాలన చేతకాకపోతే దిగి పోవాలి తప్ప ప్రతిపక్షాల పై తప్పుడు కేసులు పెడితే ప్రజల్లో చులకన అవటం తప్ప సాధించేది ఏమి లేదన్నారు. అనంతరం పట్టణంలో రాస్తారోకో చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావుతో పాటు టిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు పోలీసులు తరలించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పోశం నరసింహారావు, మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, ఎడ్ల శ్రీనివాస్, ఆవుల నరసింహారావు, నూకారపు రమేష్, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, ఏర్పుల సురేష్, నాగుల్ మీరా, ప్రభుదాసు, రాజకుమార్, పప్పుల ప్రసాద్, చెన్నకేశవులు,వెంకటరమణ వెంకటయ్య, విక్రమ్, ముద్దంగుల కృష్ణ, బోశెట్టి రవి, గుర్రం సృజన, రామకోటి, రమాదేవి, అక్కినరసింహారావు, రాజు, సురేష్, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను కలిసిన సర్పంచ్ మడకం మూలమ్మ

**- పలు సమస్యలపై వినతి పత్రం**

అశ్వాపురం, ప్రభాతవార్త పిబ్రవరి 01:

పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను వెంకటాపురం గ్రామ సర్పంచ్ మడకం మూలమ్మ శనివారం కలిసి గ్రామంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికై వినతిపత్రాన్ని అందజేశారు.వెంకటాపురం కాలనీకి అంగన్ వాడి స్కూల్ బిల్డింగ్ ను మంజూరు చేయాలని,గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు,గ్రావెల్ రోడ్లు మంజూరు చేయాలని,త్రీ ఫేజ్ కరెంటు సౌకర్యాన్ని రైతులకు అనుగుణంగా విస్తరించాలని,గ్రామ పంచాయతీ లోని రైతుల 27 వ సర్వే నెంబర్ పంట పొలాలకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు.ఈ 27 వ సర్వే నెంబర్ పట్టాల విషయంపై శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అశ్వాపురం తహశీల్దార్ మణిధర్ తో చరవాణిలో సంప్రదించి పిబ్రవరి రెండవ వారంలో పట్టాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలియచేశారని సర్పంచ్ మూలమ్మ అన్నారు.ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందచేసిన ఈ కార్యక్రమంలో లో ఉపసర్పంచ్ షేక్ రసూల్ భీ,గ్రామ పెద్దలు షేక్ అంకుశ్ అలీ,మడకం భద్రయ్య,గుండీ రామారావు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆనందపురం గ్రామంలో రేగా పర్యటన

అశ్వాపురం ప్రభాతవార్త ఫిబ్రవరి 1 :



అశ్వాపురం మండలంలోని ఆనందపురం గ్రామంలో పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదివారం పర్యటించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతు గెలిచిన ఆనందపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్లను ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామానికి చెందిన మాణిక్య శ్రీను క్యాన్సర్ వ్యాధితో బాధపడటంతో వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సూది రెడ్డి గోపాలకృష్ణారెడ్డి, ఏనుగుల సత్యనారాయణ,ఆనందపురం సర్పంచ్ ముర్రం సమ్మయ్య, ఉప సర్పంచ్ దేవనబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతాధికారుల ఆదేశాలు ఎక్కడ!

- బాలికల ఆశ్రమ పాఠశాలలో వార్డెన్ భర్త
- ప్రతి వారంలో రెండు రోజులు ఇక్కడే మకాం?
- గతంలో ఐటిడిఏ డిడి డిప్యూటీ డైరెక్టర్
- హెచ్చరించిన మారని వార్డెన్ తీరు!
- జనవరి 30 నుంచి ఫిబ్రవరి 1 వరకు హాస్టల్‌లోనే తిష్ట?
- కానరాని స్థానిక అధికారుల పర్యవేక్షణ
- పిఓ సాబ్ జర స్పందించరూ!




**ఇల్లందు, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**

అది వందలాది గిరిజన బాలికలు భద్రంగా చదువుకునే ఆశ్రమ పాఠశాల. కానీ ఇల్లందులోని బాలికల ఆశ్రమ పాఠశాలలో (ఓల్డ్) వార్డెన్ కుటుంబానికి విడిది కేంద్రంగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి బాలికల ఆశ్రమ పాఠశాలలో పురుషులు ఉండవద్దని ఆదేశాలు ఉన్నట్లు తెలుస్తుంది. కానీ ఆ ఆశ్రమ పాఠశాల వార్డెన్ మాత్రం వాటిని తుంగలో తొక్కి ఉన్నతాధికారుల ఆదేశాలు, నిబంధనలను భేఖాతర్ చేస్తూ సదరు వార్డెన్ తన భర్తను హాస్టల్‌లోనే ఉంచడం ఏమిటని పలువురు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

## - డీడీ వార్నింగ్ ఇచ్చినా.. "డోంట్ కేర్"!

గత డిసెంబర్ నెలాఖరులో ఐటిడిఏ జిల్లా ఉపసంచాలకులు (డిడి) స్వయంగా పాఠశాలను తనిఖీ చేసిన సమయంలో బాలికల హాస్టల్‌లో వార్డెన్ భర్త ఉండడాన్ని గమనించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికల హాస్టల్‌లో మగవారికి ఏం పని అని, కుటుంబ సభ్యులు ఉంటే బయట ఇల్లు కిరాయికి తీసుకోని అక్కడే తప్ప హాస్టల్ లో ఉండవద్దని, మరల ఇలానే వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలుస్తుంది. అయినప్పటికీ ఆ అధికారి వెళ్లిన వెంటనే పరిస్థితి మళ్లీ యధా రాజా.. తదా ప్రజా అన్న చందంగా మారింది. దింతో అధికారుల ఆదేశాలకు విలువే లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## - వారంలో రెండు రోజులు "అక్కడే" మకాం!

నిబంధనల ప్రకారం బాలికల ఆశ్రమ పాఠశాలల్లో అనుమతి లేని పురుషుల ప్రవేశం నిషేధం. అయినా సదరు వార్డెన్ భర్త ప్రతి వారంలో సుమారు రెండు రోజులపాటు హాస్టల్‌లోనే తిష్ట వేస్తున్నారని సమాచారం. జనవరి 30వ తేదీ సుమారుగా 3 గంటల నుంచి జనవరి 1 వరకు హాస్టల్ లోనే ఉన్నట్లు పక్కా సమాచారం. అపరిచితులకు ప్రవేశం లేదన్న బోర్డులు సామాన్యులకేనా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. బాలికల హాస్టల్ లో పురుషులు ఉండవద్దు. వార్డెన్ భర్త మాత్రం వారంలో సుమారుగా 2 నుంచి 3 రోజులు ఉండడం ఏమిటో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఇటు విద్యార్థి సంఘ నాయకులు, మీడియా వారికి హాస్టల్ లోకి వెళ్లవద్దని అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

## - నిమ్మకు నీరెత్తనట్లు అధికారుల తీరు!

హాస్టల్‌లో వార్డెన్ భర్త వారంలో 2 నుంచి 3 రోజులు ఉంటున్నట్లు స్థానిక ఐటిడిఏ అధికారులకు తెలియదా లేక తెలిసి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. మరిముఖ్యంగా హాస్టల్ లలో స్థానిక ఐటిడిఏ అధికారుల పర్యవేక్షణ లేదనేది తేటతెల్లమవుతుంది. బాలికల భద్రతకు సంబంధించిన అంశంలో ఈ స్థాయి నిరక్ష ్యం పరిపాలనా వైఫల్యానికి నిదర్శనంగా మారిందన్న విమర్శలు ఉన్నాయి.

## - పిఓ గారూ జర స్పందించరూ!

ఇల్లందు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల (ఓల్డ్) లో వార్డెన్ భర్త వారంలో సుమారుగా 2నుంచి 3 రోజుల పాటు తిష్ట వేయడం పలు అనుమానాలకు ఆజ్యం పోస్తుంది. హాస్టల్ లలో బాలికల భద్రత విషయంలో రాజీ లేదని చెబుతున్న ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పిఓ) గారు ఇప్పటికైనా స్పందించి, హాస్టల్ లో వార్డెన్ భర్త రాకుండా, వారి కుటుంబ సభ్యులు బయట ఇల్లు కిరాయికి తీసుకోని ఉండేలా చూడాలని తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు కోరుతున్నారు.

## - హాస్టల్‌కు వెళ్లి తనిఖీ చేపిస్తాం: డిడి, ఐటిడిఏ

ఇల్లందు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల (ఓల్డ్) లో హాస్టల్ వార్డెన్ భర్త ఉన్నట్లు సమాచారం ఉంది. ఈ విషయంపై స్థానిక ఏటిడిఓ ను తనిఖీ చేయమని పంపిస్తాం.




# కేసీఆర్‌పై రాజకీయ వేధింపులు ఆపాలి

- అజ్మీరా భావ్ సింగ్ నాయక్



**ఇల్లందు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న రాజకీయ వేధింపులకు నిరసనగా, ఇల్లందు మండలంలో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీరా భావ్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయమాట్లాడుతూఅభివృద్ధిలో కేసీఆర్‌తో పోటీ పడలేకనే రేవంత్ రెడ్డి చిల్లరాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. విచారణకు సహకరిస్తానని కేసీఆర్ చెప్పినప్పటికీ, కావాలనే కక్ష సాధింపు చర్యలకు దిగడం దుర్మార్గమని మండిపడ్డారు. కాంగ్రెస్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇలాంటి డ్రామాలుఆడుతోందని, ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అజ్మీరా రాంబాబు, శంకర్, సోమన్న, జోగ్య, పద్మ, బలరాం, ధనరాజ్, లక్ష్మి ్మ, బాలాజీ తదితరులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# పాపం పసివాళ్లు

- అక్షరాలు దిద్దాల్సిన వయసులో బాతుల కాపరులు అయ్యారు..
- కన్నవారికి కనికరం లేదు
- సర్కారు స్పందిస్తే చదువుకుంటామంటున్నారు

**చంద్రుగొండ ప్రభాతవార్త:**





అమ్మానాన్న ఆలనా పాలనలో బడికి వెళ్లి అక్షరాలు దిద్దాల్సిన పసివాళ్లు రాష్ట్రం కానీ రాష్ట్రంలో బాల కార్మికులుగా మగ్గుతున్నారు... బాతులు కాపరులుగా కాళ్లకు చెప్పులు లేకుండా కంటి నీళ్ళు తుడుచుకుంటూ బాతుల వెంట పరిగెడుతున్నారు... వారి బాధను చూసిన ఎవరైనా ఏం పాపలు మీకు తల్లి తండ్రి లేరా అని అడిగితే కన్నీటి పర్యంతం అవుతూ తమ తల్లిదండ్రులే కనికరం లేకుండా రోజు కూలీకి ఇక్కడ దాకా పంపారంటూ బోరుమంటున్నారు... ఈ బాధలు మేము భరించలేము మమ్ముల బడికి పంపిస్తే చదువుకుంటామంటూ అమాయకంగా అడుగుతున్నారు.... ఆంధ్ర నుంచి బాతుల వ్యాపారి దాదాపు 3 వేలకు పైగా బాతు పక్షులను మేత కోసం చంద్రుగొండ ప్రాంతానికి వచ్చాడు... వాటిని కాసేందుకు ఆ బాతులు కంటే కొంచెం ఎత్తు ఉన్న ఇద్దరు చిన్నారులను కారు చౌక కూలికి తెచ్చుకున్నాడు... చూసేవారి హృదయాలను కదిలించే ఈ చిన్నారులను ప్రభాతవార్త ప్రత్యేకంగా కదిలించినప్పుడు ఆ చిన్నారుల ఆవేదన ఉద్విగ్న భరితంగా అనిపించింది.... ఆ చిన్నారుల దీన గాథ పై ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం మీకోసం.

చంద్రుగొండ మండలంలోని పట్టుమని పది సంవత్సరాలు కూడా నిండని ఇద్దరు చిన్నారులను తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులుఆ చిన్నారులకు శాపంగా మారి కన్న తల్లిదండ్రులే బడికి పంపించవలసిన వయసులో పట్టెడన్నం కోసం వారి బంగారు జీవితాన్ని బాతుల బానిసత్త్వం గా మార్చి ఓ బాతుల వ్యాపారి వద్ద డైలీ కూలిగా ఇద్దరు చిన్నారులను కుదర్చగా ఆ వ్యాపారి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి కావడంతో తెలంగాణ రాష్ట్రానికి బాతులు కాసే అందుకు వస్తున్నా బాతులతో పాటు ఆ ఇద్దర బాల కార్మికుల చిన్నారులను తరలించి వారితో వెట్టి చాకిరి చేస్తూ చంద్రుగొండ మండల లో చుట్టూ ప్రక్కల గ్రామాల తో పాటు మండల కేంద్రానికి చేరుకున్నారు దీంతో గత వారం రోజుల నుండి చంద్రుగొండ అంబేద్కర్ నగర్ నుండి గుర్రాయి గూడెం వెళ్లే రోడ్డు లో బడికి పోవలసిన వయసులో ఉన్న ఇద్దరు చిన్నారులతో మూడు వేలకు పైగా ఉన్న బాతులను వరి పొలంతో పాటు వాగులు వంకలు దురు వాసన వెదజల్లుతున్న బురదలో పరుగులు తీస్తూ బాతులు కాస్తూ దుర్భరమైన జీవితాలను ఘటిస్తున్న చిన్నారులను చూసిన ప్రతి ఒక్కరూ అయ్యో పాపం అంటూ మీ అమ్మ నాన్న లేరా మీరు ఇద్దరే కాస్తున్నారు అంటూ ఆ ఇద్దరు చిన్నారులను అడగగా తమ బాధను దిగమింగుతూ వారు చేస్తున్న ఎట్టి చాకిరి ని వివరిస్తూ వారు కన్నీళ్లను తుడుస్తూ చిన్నారుల దీన గాదని ప్రభాత వార్తకు సమాచారం అందించారు దీంతో అక్కడికి చేరిన రిపోర్టర్ ఆ చిన్నారులను కదిలించగా తమలో తామే కుమిలి. కుమిలి ఏడుస్తూ తమ ఇద్దరి పేర్లు కోటేశ్వరి తల్లిదండ్రి పేరు కత్తుల కోటయ్య తల్లి లక్ష్మి ్మ తమ ఊరు పెంటి పాట సంఘం నెల్లూరు అంటూ కన్నీళ్లు కారుస్తూ చెప్పారు ఓ చిన్నారి రెండో తరగతి చదవగా మరో చిన్నారి చదువుకోలేదు అన్నారు తమని తల్లిదండ్రులే మా ప్రాంతానికి చెందిన శ్రీను అనే బాతుల వ్యాపారి వద్ద రోజువారి కూలి రెండు వందలకు ఇద్దరినీ కుదిరించడంతో తమనుఈ ప్రాంతానికి తీసుకువచ్చి వెట్టి చాకిరి చేపిస్తుండు . ఉదయం లేవగానే బాతుల గుడ్లను వేరేస్తారుఅనంతరం బాధలను మేత కోసం ఎక్కడ బురద ఉంటే అక్కడికి తోలుకు వెళ్లాలి కాళ్ళకి చెప్పులు ఉండవు. టైం కు అన్నం ఉండదు ఇద్దరు ఉదయం నుండి రాత్రి వరకు పని చేస్తూనే ఉండాలి ఈ పని మేము చేయలేకపోతున్నాం మమ్మల్ని బడికి పంపిస్తే చదువుకోవాలని ఉంది అంటూ కన్నీటి పర్యంతమైనరు ఆ చిన్నారులను చూసిన ప్రతి ఒక్కరూ భావోద్వేగానికి లోనవుతున్నారుఅసలే పసిపిల్లలు తల్లిదండ్రి లేరు దగ్గర్లో పెద్దలు ఉండడం లేదు ఊరు గాని ఊరు రాష్ట్రంగానీ రాష్ట్రం లోఒంటరిగా బాతులు కాస్తున్న వారిపై కామాంధులు ఎవరైనా కన్ను పడితే కాపాడేది ఎవరు.... అసలే ఈ మధ్యకాలంలో చిన్నారులపై జరుగుతున్న అగత్యాలు అన్ని ఇన్ని కావు. రాష్ట్రంలో ఎక్కడో ఓ చోట ఇలాంటి అగైత్యాలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆ చిన్నారులను తమ రాష్ట్రానికి తరలించాలి అని వారిని కూలికి పెట్టుకొని బాల కార్మికులతో వెట్టి చాకిరి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు ... కలెక్టర్ సార్ కాస్త కరుణిస్తే ఆ చిన్నారి లుబాతుల బానిసత్వం నుండి బడిబాట పట్టునున్నారు.

### - ఆ చిన్నారుల బాధ చూడలేక ప్రబాతవార్తకి సమాచారం ఇచ్చాము

### - బి రాము చంద్రుగొండ



గత వారం రోజుల నుండి ఇద్దరు చిన్నారులు వేల సంఖ్యలో ఉన్న బాతులను కాస్తున్నారు కాళ్ళకి చెప్పులు సరైన దుస్తులు లేవు దుర్వాసన వెదజల్లే బురదలో వారు బాతులును కాస్తున్నారు చదువుకోవలసిన వయసులో బాతులు కాస్తున్న చిన్నారులను కూలికి పెట్టుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినారు.

### - ఆ చిన్నారులను చూస్తే కన్నీళ్లు వస్తున్నాయి.....

### - చంద్రుగొండ గ్రామస్తురాలు సీతమ్మ...

ఆ ఇద్దరు చిన్నారులను చూస్తే ఎవరికైనా కన్నీళ్లు రావాల్సిందే ఆ. చిన్ని చేతుల్లో బలపాలు పట్టవలసిన చేతుల తో కర్రలు పట్టుకొని బాతులు పరుగులు తీస్తూ కాస్తున్నాతీరును చూస్తే ప్రతి ఒక్కర నీ కంటతడి పెట్టిస్తుంది వారికి కనపడిన వారినెల్ల అమ్మ బాతులను కాయలేక పోతున్నాము మమ్మల్ని బడికి పంపించండి ప్లీజ్... అంటున్న మాటలు వింటే మా కడుపు తరుక్కుపోతుంది ఆ తల్లిదండ్రులు ఎలా పనిలో పెట్టినారో బాల కార్మికులు అని తెలిసి ఈ బాతుల వ్యాపారి ఆ చిన్నారులను ఎలా పెట్టుకున్నారో ఆయనకి ఆంధ్ర రాష్ట్రంలో పలుకుబడి బాగానే ఉండొచ్చు ఇంకా ఆయన వద్ద ఎంతమంది బాల కార్మికులు ఉన్నారో అధికారులు గుర్తించి అతనిపై చర్యలు తీసుకోవాలని ఆ బాల కార్మికులకు విముక్తి కలిగించాలని కోరినారు.

### - ఆ చిన్నారులపై కామాందులో కన్ను పడితే: కునమ్మ...

ఇద్దరే ఒంటరిగా బాతులు కాస్తున్న వారిపై కామాంధుకళ్ళు పడితే వారిని కాపాడేది ఎవరు ఈ మధ్యకాలంలో కామముతో కళ్ళు మూసుకుపోతున్న కామాంధులు చిన్నారులు అని తెలిసి కూడా తమ కామ కోరికలు తీర్చుకునేందుకు చిన్నారులను సిది మేస్తున్న ఘటనలు రాష్ట్రంలో ఏదో ఒక మారు మూలలో జరుగుతూనే ఉన్నాయి అలాంటి ఘటనలు ఇక్కడ జరగక ముందే అధికారులు స్పందించి ఆ చిన్నారులను తమ తల్లిదండ్రుల వద్దకు పంపించి వారిని కాపాడాలని కోరినారు.

# కెసిఆర్‌పై కుతంత్రాలకు నిరసనగా బిఆర్ఎస్ భారీ ర్యాలీ

**నల్లబ్యాడ్జీలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**

*దమ్మపేట, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):*

మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కక్షతో సాగిస్తున్న కుతంత్రాలను నిరసిస్తూ దమ్మపేట నుంచి మందలపల్లి వరకు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన నాయకుడిపై అక్రమంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో



ప్రజలు హామీల గురించి అడుగుతున్న నేపథ్యంలో వారందరిని డైవర్ట్ చేయడం కోసమే కెసిఆర్‌ని, కెటిఆర్‌ని, హరీష్‌రావుని బద్నాం చేస్తున్నారని, కక్ష పూరిత రాజకీయాలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, కెసిఆర్ జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ర్యాలీలో వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, మాజీ సొసైటీ చైర్మన్‌రావు జోగేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన ఏసుబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, రావుల శ్రీనివాసరావు, కొమరం సుశీల, యట్ల రామదాసు, అబ్దుల్ జిన్నా, ధర్మ, ప్రసాద్ పాల్గొన్నారు.

# 3వ తేదీలోపు బిఫారంలు అందజేయాలి

*అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):*

రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు తమ బిఫారంలను ఈనెల 3వ తేదీ



సాయంత్రం 3గంటల లోపు సమర్పించాలని మున్సిపల్ కమీషనర్ నాగరాజు పేర్కొన్నారు. ఆదివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ నిర్ణీత గడువు తేదీ దాటిన తరువాత వచ్చే దరఖాస్తులను లేదా అభ్యంతరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబోమని తెలిపారు. ఈనెల 3వ తేదీ సాయంత్రం 3గంటల అనంతరం అభ్యర్థుల తుది జాబితాను అధికారికంగా కార్యాలయ నోటీస్ బోర్డుపై ప్రదర్శించడం జరుగుతుందన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**తెలంగాణ జన సమితి జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకరరావుడిమాండ్**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):*

తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ జన సమితి జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకరరావు డిమాండ్ చేశారు. ఆదివారం నేలకొండపల్లి నందు జరిగిన విలేకరుల సమావేశంలో గోపగాని శంకరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయించేందుకు అవసరమైతే క్షేత్ర స్థాయిలో పోరాటాలు నిర్వహించినట్లు చెప్పారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు కోసం కార్యాచరణను రూపొందించినట్లు చెప్పారు. అందులో భాగంగానే ఈ నెల 12 వ తేదీన నేలకొండపల్లి లో తెలంగాణ జన సమితి పార్టీ పాలేరు నియోజకవర్గ సమావేశంను నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంకు తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్ హాజరు కానున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో భవిష్యత్ పోరాటాల పై రూపకల్పన చేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశమును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, బి.రాజేందర్. బెల్లంకొండ నాగేశ్వరరావు, మండది వెంకటేశ్వరరావు, తీగ రాములు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన బోధనేతర సిబ్బంది క్రీడా పోటీలు

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):*

స్థానిక వ్యవసాయ కళాశాల లో గత మూడు రోజులపాటు జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధనేతర సిబ్బంది క్రీడా, ఆటల, సాహిత్య, సాంస్కృతిక పోటీలు ఆదివారంతో ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన




యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ పాల్గొని మాట్లాడుతూ ఈ పోటీల ద్వారా ఉద్యోగుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభ, సృజనాత్మకత,సాంస్కృతిక నైపుణ్యాలను వెలికి తీయడం లక్ష్యంగా పెట్టుకున్నామని, అందరు కూడా అదే స్ఫూర్తితో పాల్గొని ఐక్యతను క్రీడా స్ఫూర్తి ని చాటేలా వ్యవహరించారని అన్నారు. ప్రతి వ్యక్తికి కూడా సంపద, విద్య, ఉద్యోగం, పిల్లలు, ఆస్తులతో పాటు ఆరోగ్యం చాలా అవసరం అని, ఆరోగ్యమే మహాభాగ్యమని, ఈ వసతులు కల్పించడానికి మన విశ్వవిద్యాలయం సర్వం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతుల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత కుమార్, డాక్టర్ ఎం.రామ్ ప్రసాద్ జాయింట్ రిజిస్ట్రార్ శివాజీ, డాక్టర్ కే.వరిత్ కుమార్, బోధనేతర అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస యాదవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్

**అభివృద్ధి వేగంగా జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం**

**ఏకతాటిపై నడిచి విజయం సాధించాలి**

**సన్నాహక సమావేశంలో మంత్రి కొండా సురేఖ**

*అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):*

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళా రిజర్వేషన్ లకు ప్రాధాన్యత, ప్రస్తుతం మున్సిపల్ సీట్లు కేటాయింపు లోనూ మహిళలు కే పెద్ద పీట వేయడం జరిగిందని మున్సిపల్ ఎన్నికల ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. అశ్వారావుపేట పట్టణంలోని శ్రీశ్రీ కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో మహిళలకు ప్రాధాన్యత కల్పించడం, ఈరోజు ఇక్కడ ఇంతమంది మహిళ కౌన్సిల్ సభ్యులు ఉండటం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. నాటి ఇందిరా గాంధీ అనంతరం యుపిఎ చైర్ పర్సన్‌గా సోనియాగాంధీ దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో సీతక్కతో పాటు తాను మంత్రులుగా ఉన్నామని అన్నారు. కమ్యూనిస్టు లకు సముచిత స్థానం కల్పిస్తున్నామని, ఈ సంప్రదాయం నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలం నుంచి కొనసాగుతోంది అని గుర్తు చేసారు. పొత్తు ధర్మాన్ని పాటిస్తూ సిపిఎం కౌన్సిలర్ అభ్యర్థులు ను గెలిపించాలని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి పనులు వేగంగా జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కావున కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వార్డుల వారీగా ప్రణాళిక ప్రకారం ఎన్నికలు ప్రచారం నిర్వహిస్తున్నారు అని తెలిపారు. ఇదే స్ఫూర్తి తో 22 వార్డు లు విజయం సాధిస్తాం అని తిరిగి విజయోత్సవ సభ కు వస్తానని అన్నారు. నామినేషన్ వేసిన పార్టీ ఆశావాహులు అవసరం అయితే వారి నామినేషన్ లు ఉపసంహరణ చేయాల్సి ఉంటుంది అన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ఆరు నూరైనా అశ్వారావుపేట మున్సిపాలిటీ తొలి పాలకవర్గం కాంగ్రెస్ దే నని అన్నారు. వార్డుల వారీ ప్రణాళిక తో ప్రచారం చేస్తున్నాం అని ,ఒకటీ అరా వార్డు ల్లో అనుమానం ఉన్నా అధిగమిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, పోటీలో కౌన్సిల్ సభ్యులు, సిపిఎం నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.










# అంగరంగ వైభవంగా నవ చండీయాగం

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):*

కొత్తకొత్తూరు గ్రామం లోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం నందు ఆదివారం నవ చండీయాగం అంగరంగ వైభవంగా జరిగింది. తెల్లవారు జాము నుంచే దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలతో పాటు జీవరాశులు అన్ని సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతీ స్వరూపిణీ, చండీ పరాశక్తి ల నవ చండీయాగం వేద పండితులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం, దేశ, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఆలయ ప్రధాన అర్చకులు వంతంగి పవన్ కుమార్ శర్మ తో పాటు పలువురు పండితులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నాయకులు కార్యకర్తలు సమన్వయంగా పనిచేయాలి..

**దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**వైరా మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రి**

**అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పని చేయాలి**

**అధిష్టానానికి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి**

*వైరా టౌన్ ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ కేంద్రంలో మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎన్ వి ఎస్ గార్డెన్ నందు జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వైరా మున్సిపాలిటీ ఇంచార్జి రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్య నారాయణ వైరా మున్సిపాలిటీ ముఖ్య నాయకులు తో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా సమావేశానికి హాజరైన మంత్రి కొండా సురేఖకు జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయ. వైరా మున్సిపాలిటీ ముఖ్య నాయకులు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూవైరా మున్సిపాలిటీ లో ఉన్న 20 వార్డులలో 190 నామినేషన్లు దాఖలు అయితే అందులో 92 నామినేషన్లు కాంగ్రెస్ పార్టీ నుండే పడటం విశేషం అని ఇక్కడ పార్టీ చాలా బలంగా ఉందని అని ఆమె అన్నారు.అలాగే పార్టీ కోసం కష్టపడి పని చేసే నాయకులకు కార్యకర్తలకుతగిన గుర్తింపు ఎప్పుడు ఉంటుంది సీటు రాలేదని ఆవేదన ఆందోళన అవసరం లేదు వారిని వారి సేవలు పార్టీ ఎల్లవేళలా ఉపయోగించుకుంటుంది అని ఆమె అన్నారు.వైరా మున్సిపాలిటీలో 20 వార్డులలో 20 వార్డులు గెలిచి తీరాలని గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో జరిగిన తప్పిదాలు తిరిగి పురావృతం కావద్దని ఆమె హెచ్చరించారు. నాయకులు కార్యకర్తల మధ్య సమన్వయ లోపం పనికిరాదు అని నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పనిచేస్తే విజయం తథ్యం అని ఆమె అన్నారు. అధిష్టానం ఆదేశించిన అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిందే ననిఅధిష్టానం ఆదేశాలను పాటించని వారిపై కఠిన చర్యలు ఉంటాయి అని ఆమె అన్నారు. సీటు రాలేదని మనలో మనమే కొట్లాడితే నష్టపోయేది మనమే నని అలాంటి అవకాశం మరొకరికి ఇవ్వొద్దని ఆమె కోరారు. అధికారంలో ఉన్న పార్టీ కాబట్టి ఈ ఎన్నికలలో కూడా మన పార్టీ అభ్యర్థులు గెలిస్తే మనకు మేలు జరుగుతుందని ఆమె అన్నారు. పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులు చేయాలని ప్రతి ఒక్క ఓటరును కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా చూడాలని ఆమె పిలుపునిచ్చారు.ఈనెల 11వ తేదీన జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో వైరా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా అందరూ కష్టపడి పని చేసి చైర్మన్ స్థానాన్ని హస్తగతం చేసుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ ఇంచార్జ్ రాష్ట్ర హస్తకళ సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, రాష్ట్ర మాజీ మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్.పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్,వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు. వైరా మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య. మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు. మున్సిపాలిటీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీ.సీ.ఆర్.టీ.గౌహతి లో జరిగే ఉపాధ్యాయ శిక్షణా

**కార్యక్రమంనకు ఎంపికైన ఉపాధ్యాయురాలు సాగి సుజాత:**

*ఏన్కూరు,ఫిబ్రవరి 01, ప్రభాత వార్త :*

సాంస్కృతిక వనరులు మరియు శిక్షణ కేంద్రం (సీ.సీ.ఆర్.టీ) న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో గౌహతిలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమమునకు ఏన్కూరు గ్రామానికి చెందిన..మండల పరిధిలో బురదరాఘవాపురం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు సాగి సుజాత ఎంపి క అయ్యారు.మన రాష్ట్రం నుండి మొత్తం తొమ్మిది మంది ఉపాధ్యాయులు గౌహతి..అస్సాం రాష్ట్రంలో జరిగే ఉపాధ్యాయ శిక్షణకు ఎంపికైనారు.వారిలో ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల పరిధిలోని బురద రాఘవాపురం గ్రామంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలుగా పని చే స్తున్న సాగి సుజాత ఒకరు.గౌహతిలో మన సంస్కృతిని..విద్యకు అనుసం ధానించడం.. విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను గుర్తించి సృజనాత్మకంగా బహి ర్గత పరచడమే లక్ష్యంగా..చేతి వృత్తులను ప్రోత్సహించడం కొరకు జాతీయ విద్యా విధానంలో భాగంగా..ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నారు.ఈ కార్యక్రమంలో పొందిన అవగాహన ఆధారంగా పాఠశాలలో చే తి పనులు..పని అనుభవం..యస్.యు.పి.డబ్ల్యూ బోధనకు పాఠ్య క్రమం రూపొందించడంలో ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేయడం..నైతిక విద్య.. విలువలు..సామాజిక సేవ..శ్రమ..గౌరవం వంటివి విద్యార్థులలో భావనలను కల్పించడం కొరకు ప్రస్తుత ఆధునిక సమాజంలో కొత్త కొత్త ఆవిష్కరణలను పరిచయం చేయించడం కొరకు ది.04.02.2026 బుధవారం నుండి13.02 .2026 శుక్రవారం వరకు జరిగే సీ.సీ.ఆర్.టీ.గౌహతిలో జరిగే వృత్యంతర శి క్షణకు వెళ్లుతున్నారు.ఈశిక్షణకు వెళ్లుతున్న సాగి సుజాతను ఏన్కూరు మం డల విద్యాశాఖ అధికారి..బురదరాఘవపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా ల ప్రధానోపాధ్యాయులు.నాగిరెడ్డి..ఏ.ఏ.పీ.సీ.చైర్మన్ హేమలత..ఏన్కూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యారాలు ఎన్.వి.ఎన్.ఎ.వాసవి దేవి..ఏన్కూరు బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.లక్ష్మ..బురద రాఘవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.



## అరాచకపు పాలనకు ముగింపు పలకాలి

**కక్ష సాధింపు చర్యలో రాష్ట్ర ప్రభుత్వంబి ఆర్ఎస్ నేతలు**

*కారేపల్లి, ఫిబ్రవరి 1 : ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు అవలంబిస్తుందని ఈ అరాచక పాలనకు ముగింపు పలకాలని ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ మాజీ జెడ్పీటీసీలు వాంకుడోత్ జగన్, ఉన్నం వీరేందర్ సొసైటీ మాజీ వైస్ చైర్మన్ ధారావత్ మంగీలాల్ లు ప్రజలకు పిలుపునిచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ పై రేవంత్ సర్కార్ రాష్ట్రంలో అక్రమ కేసులు పెడుతూ ఆరాచక పాలన సాగిస్తున్నారని నిరసిస్తూ ఆదివారం కారేపల్లి క్రాస్ రోడ్ లో ఖమ్మంఇల్లెందు ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులు భారీ రాస్తారోకో నిర్వహించారు. దీంతో ప్రధాన రహదారి మార్గంపై భారీ సంఖ్యలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. నేతలు కార్యకర్తలు నిర్వహించిన నిరసన అనంతరం వారు మాట్లాడుతూప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కెసీఆర్ను వేధిస్తోందని, రాజకీయ వేధింపుల్లో భాగంగా ఆయనను అవమానిస్తూ అమానుషంగా ప్రవర్తిస్తోందని మండిపడ్డారు. టెలిఫోన్ ట్యాపింగ్ పేరిట కట్టుకథలు సృష్టించి,ఇప్పుడు సిట్ విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం దుర్మార్గమైన, నీచమైన వైఖరి అని అభివర్ణించారు.ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఏ హామీని సక్రమంగా అమలు చేయని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టించటానికి ఫోన్ టాపింక్ పేరుతో తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్పై కక్షకట్టి వేధింపులకు పాల్పడుతుందన్నారు. రాష్ట్రంలో రైతులకు సక్రమంగా యూరియా అందించలేని చేతగాని ప్రభుత్వముందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం పోయి, రాక్షస రాజ్యం వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక చర్యలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చి నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించినట్లు తెలిపారు.






## తల్లాడలో బీఆర్ఎస్ నిరసన ర్యాలీ

*తల్లాడ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త*

ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేసీఆర్కు సిట్ నోటీస్ ఇవ్వడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ తల్లాడ మండల కమిటి ఆధ్వర్యంలో ఆదివారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఆదివారం పంచాయితీ కాంప్లెక్స్ వద్ద నల్లబ్యాడ్జిలు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమానికి ముందు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్రెడ్డి, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీను కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులపై అనుసరిస్తున్న విధానాలపై



తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే కేసీఆర్కు ఇచ్చిన నోటీస్ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పంచాయితీ కాంప్లెక్స్ నుండి రింగ్ రోడ్ గుండా బస్టాండ్ మీదుగా కాంప్లెక్స్కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, డి. వెంకట లాల్, జివిఆర్, దొడ్డా చిన్న శ్రీను, బద్దం కోటిరెడ్డి, కేతినేని చలపతిరావు, కోడూరి వీరకృష్ణ, అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకరరావు, మారెళ్ళ దేవేందర్, గుండ్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోట్రు కుటుంబాన్ని పరామర్శించిన యుగంధర్

*తల్లాడ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త*

ఇటీవల నూతనకల్ గ్రామంలో పోట్రు రామారావు అనారోగ్యంతో మృతిచెందగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రామారావు చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం



కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నూతన కల్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, కుతుంబాల మహేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా మడివలె మాచయ్య జయంతి వేడుకలు

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి గ్రామం లోని రజక కులస్తుల కులదైవం మడివలె మాచయ్య (మడేలయ్య) దేవాలయం నందు రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి



ఉత్సవ వేడుకల్లో రజకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మడివలె మాచ య్యకు పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక కులస్తులు పగిళ్ళ శ్రీను (పెద్ద), పాగర్తి సుధాకర్, పసుపులేటి శ్రీను, పక్షి ళ్ళ చిన్న శ్రీను, తంగెళ్ళ వీరబాబు, గొల్లెపల్లి శీను, పసుపులేటి నాగేశ్వరరావు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, వేల్పుల రామారావు, రజక కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 కుటుంబాలు...

**- అభివృద్ధికి ఓటేయండి ఐడిసి చైర్మన్, ఎమ్మెల్యే...**

సత్తుపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై సత్తుపల్లి పట్టణంలోని గుడిపాటి రోడ్లో 50 కుటుంబాలు స్వచ్ఛందంగా రాష్ట్ర ఐడిసి చైర్మన్ మువ్వ విజయబాబు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ల ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరిని సాదరంగా ఆహ్వానించి మూడు రంగుల జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈనెల



11 జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో ఒకటో వార్డు లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మట్ట ప్రసాద్ ను మెజార్టీతో గెలిపించాలని ఓటర్లనువారు అభ్యర్థించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు మెచ్చే విధంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతుందని అభివృద్ధికి ఓటేసి గెలిపించాలని ఐడిసి చైర్మన్ విజయబాబు, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద ఓటర్లను కోరారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేయలేని అభివృద్ధి ఈ రెండు ఏళ్ల కాంగ్రెస్ కాలంలో సత్తుపల్లి పట్నంలో కోట్లాది రూపాయల విలువైన పనులు చేశామని ఈ సందర్భంగా వారు ఓటర్లకు గుర్తు చేశారు. 23 వార్డులలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో హస్తం గుర్తుపై ఓట్లు వేసిగెలిపించి ఈ ప్రభుత్వాన్ని దీవించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఒకటో వార్డు అభ్యర్థి మట్టా ప్రసాదు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాది చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు హాజరైయ్యారు.

## శ్రీరాజశ్యామల అమ్మవారి విగ్రహ ప్రతిష్ట...

- మహోత్సవ హోమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల దంపతులు....

సత్తుపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:



సత్తుపల్లి పట్టణ శివారుపెద్ద వంతెన సమీపం లోని శ్రీ గణపతి దేవాలయ ప్రాంగణంలో జరుగుతున్న శ్రీ రాజశ్యామల అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా ప్రముఖ వేద పండితులు పేరాల సుబ్రహ్మణ్యం శాస్త్రి ఆధ్వర్యంలో ఆదివారంవేద మంత్రోక్షరంల నడుమ వైదిక క్రతువులు శాస్త్రోత్వంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సతీమణి భ్రమరాంబ, కుమారుడు యువ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ కుటుంబ సభ్యులతో ఈ హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం గణపతి పూలతో ప్రారంభమైన కార్యక్రమాలు వేద పండితులు పేరాల సుబ్రహ్మణ్యం శాస్త్రి పర్యవేక్షణలోచండి హోమం రాజ్యశ్యామల హోమం పూర్ణాహుతి వంటి విశేష పూజలతో వైభవీతంగా కొనసాగాయి. అనంతరం నిర్ణీత ముహూర్తానికి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించగా ఆలయ పరిసరాలు భక్తుల రాకతో వేదమంత్రాలు ధ్వనితో ఆలయప్రాంగణంఆధ్యాత్మికశోభనుసంతరించుకున్నాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ఈ వేడుకకు పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున హాజరై తీర్థ ప్రసాదాలు పొందారు.

## సత్తుపల్లి సింగరేణి ఏరియాలో "బొమ్మల కొలువు" పండుగ...

**- వివిధ వేషధారణలో ఉన్నతాధికారుల సతీమణులు..**

సత్తుపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:





సత్తుపల్లి సింగరేణి ఏరియాలోని అతిథి గృహంలో సింగరేణి లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మల కొలువు వేడుకను అత్యంత వైభవంగా ఆదివారం నిర్వహించారు. భారతీయ సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుతూ వాటిని భావి తరాలకు అందించాలనే సంకల్పంతో లేడీస్ క్లబ్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి ఏరియా సేవా ప్రెసిడెంట్ లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు సిహెచ్. లక్ష్మి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) సతీమణి మాలతి సూర్యనారాయణ డైరెక్టర్ (పిఎన్పి) సతీమణి విజయలక్ష్మి వెంకటేశ్వర్లు , మణుగూరు ఏరియా సేవా అధ్యక్షురాలు సుమ రామచందర్ , కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు మధురవాణి షాలెం రాజు , ఎల్లందు ఏరియా సేవా అధ్యక్షురాలు రమా కృష్ణయ్య హాజరయ్యారు. లేడీస్ క్లబ్ సెక్రటరీ ఉష శ్రీ ప్రహ్లాద్ , విజయ సోమశేఖర్ , శ్రీదేవి ఈ వేడుకలో విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు సందర్శకులను మంత్రముగ్ధులను చేసింది. సంక్రాంతి పండుగ విశిష్టతను చాటిచెప్పేలా: కోడిపందాల నమూనాలు, సమ్మక్క సారలమ్మ గద్దెలు, గ్రామీణ జీవనశైలి ప్రతిబింబించే సెట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. లేడీస్ క్లబ్ సభ్యులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ దుస్తులలో మహిళలు పాల్గొని పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చారు. ఈ వేడుకలో లేడీస్ క్లబ్ సభ్యులతో పాటు సింగరేణి సత్తుపల్లి ఏరియా అధికారులు పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, జె.వి.ఆర్.ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్, ఎస్ ఓ టు జి ఎం బి. శ్రీనివాసు, కిష్టారం ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ సునీల్ వర్మ, ఏరియా ఇంజనీర్ కె. సోమశేఖర రావు, మెడికల్ అధికారి డాక్టర్ నరసింహారావు, ప్రాజెక్టు ఇంజనీర్లు శ్రీనివాసరావు, జి.వి. రావు, ఎస్.ఓ.ఎంలు బి. రామకృష్ణారావు, జి. కళ్యాణ్ రామ్, ఎన్విరాన్మెంట్ అధికారి సత్యనారాయణరావు, డివై. ఎస్ ఈ (సివిల్) ఏ. రవికుమార్, ఫారెస్ట్ ఆఫీసర్ రమణారెడ్డి, సంక్షేమ అధికారులు శ్రీమతి శ్వేత, శ్రీమతి కావ్య,

## సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలి..

- కష్టపడ్డ వారికి కాంగ్రెస్లో గుర్తింపు...

- ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి మంత్రి సురేఖ

సత్తుపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త సత్తుపల్లి నియోజకవర్గంలో ఈనెల 11వ తేదీన జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలని, అందుకు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అభిమానులు ఐకమత్యంతో ఉండి గెలిపించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి అటవీ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ పిలుపునిచ్చారు. సత్తుపల్లి మాధురి ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సమక్షంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సురేఖ మాట్లాడుతూ రాజకీయ పదవులు ఎవరూ ఆశిస్తే వచ్చేవి కాదని తలరాత ఉండాలని దానికి ఉదాహరణ నా భర్త కొండా మురళి ఎమ్మెల్యే కోసం ప్రజల్లో సేవ చేస్తూ వస్తున్న ఎమ్మెల్యే టికెట్ తనకు రాకుండా నాకు రాసి పెట్టి ఉంది కాబట్టి నాకు వచ్చిందని, అలా అని నా భర్త వెనకంజ వేయకుండా ప్రజల్లో సేవ చేస్తూ వస్తున్నారని, అలాగే ఈ నియోజకవర్గంలో కూడా సోదరులు డాక్టర్ మట్టా దయానంద ఎమ్మెల్యే టికెట్ ఆశించినప్పటికీ తన సతీమణికి టికెట్ రావటం ఆమె గెలుపొందటం జరిగిందని ఈ సందర్భంగా ఆమె పదవుల గురించి వివరించారు. అలాగే సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున 43 కౌన్సిలర్లు గాను అధికంగా నామినేషన్ రావడం జరిగిందని, సర్వేల ఆధారంగా ప్రజల మధ్యన ఉండే వ్యక్తులకు టికెట్లు ఇవ్వటం జరుగుతుందని టికెట్ రాలేదని కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు బంగపడవద్దని, తాను ముందుగానే ఈ పదవుల గురించి చెప్పానని రాని వారు పెద్ద మనసుతో అర్థం చేసుకొని అందరూ



కలసికట్టుగా ఉండి టికెట్ వచ్చిన వారిని గెలిపించాలని తద్వారా కష్టపడ్డ వారిని కాంగ్రెస్ పార్టీ గుర్తించి వారికి ఫలితాలు చూపిస్తుందని ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ గుర్తు చేశారు. చైర్మన్, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే వార్డులతోపాటు ఆ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందటానికి అవకాశం ఉంటుందని మంత్రి సురేఖ ప్రజలనుకోరారు. నియోజకవర్గంలో గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో నిరుపేదలకు ఇల్లు గాని, రేషన్ కార్డులు గాని, ఇచ్చిన దాఖలాలు లేవని నేడు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు, పేదలందరకు రేషన్ కార్డులు, ఇచ్చి సన్నబియ్యం అందిస్తున్న దేశంలోనే ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు అన్నారు. అభివృద్ధి చేసే ఇందిరమ్మ పాలన ఆశీర్వదించి మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కౌన్సిలర్లను మెజార్టీ ఓట్లతో గెలిపించి అభివృద్ధి కి సహకరించాలని ఎమ్మెల్యే దంపతులు ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, నీరజ చౌదరి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, కాంగ్రెస్ ప్రముఖులు కొత్తూరు ప్రభాకర్ రావు, గాది చెన్నారావు, రెండు మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులు, కాంగ్రెస్ ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.

## టీచర్ల సమస్యలపై 5న చలో ఢిల్లీ జయప్రదం చేయండి...

**- ఏ. ఐ.ఫ్.టీ.ఒ. జాతీయ ఉపాధ్యక్షులు..చిత్తలూరి..**

సత్తుపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:



దేశంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు టీచర్ ఎలిజిబులిటి పరీక్ష తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని నిభందన తొలగించడం కోసం పార్లమెంట్ లో చట్టం చేయాలనీ డిమాండ్ చేస్తూ ఢిల్లీ లోని జంతర్మాంతర్ వద్ద ఈనెల 5న జాతీయ స్థాయి 8 ఉపాధ్యాయ సంఘాలు చేపట్టిన ధర్నా కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్రము నుండి 35 ఉపాధ్యాయ సంఘాలు పాల్గొంటున్నాయి అని, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలనీ,అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షులు చిత్తలూరి ప్రసాద్ పిలుపునిచ్చారు.. ఆదివారం కిష్టారంజిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని శ్రీమతి ఆదిశ్యామకృష్ణ పదవి విరమణ సందర్బంగా ఆమె స్వగృహం లో దంపతులకు ఘనంగా సత్కరించారు.. ఈ సందర్బంగా ప్రసాద్ మాట్లాడుతూ బోల్లేపల్లి మధుసూదనరాజు, ఆదిశ్యామకృష్ణ దంపతులు సామాజిక స్పృహ కలిగిన ఆదర్శ ఉపాధ్యాయులు అని, వారు విద్యభివృద్ధికి, సమాజానికి అందించిన సేవలనుకొనియాడారు..అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వఅదీనంలో దేశావ్యాప్తంగా వున్న ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారానికి ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ అఫ్ టీచర్స్ ను ఏర్పాటు చేసుకొని,ఇన్ సర్వీస్ టీచర్స్ కు టెట్ పరిక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని, సీ.పీ.స్ రద్దు చేసి ఓ.పీ.స్ అమలు పరచాలని, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ను ఉప్పసహరించుకోవాలని, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిపించాలని, టీచర్ మ్మెల్సీ ఎన్నికల్లో టీచర్స్ పోటీచేసేవిధంగా నిబంధన ఉండాలని, పాఠశాలల మూసివేతను నిలిపివేయాలని తదితర డిమాండ్స్ తో ధర్నా నిర్వహించడం జరుగుతున్నదని పెద్దఎత్తున ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు..

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, మోటార్ బైక్ ర్యాలీ

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ పేరిట చేస్తున్న రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని పీఎస్ఆర్ సెంటర్ నందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున



ధర్నా ఆందోళన నిర్వహించారు. అంతకు ముందు గ్రామం లోని పాత బస్టాండ్ నుంచి పీఎస్ఆర్ సెంటర్ వరకు బిఆర్ఎస్ శ్రేణులు నల్ల జెండాలతో నినాదాలు చేస్తూ నిరసనగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాలేరు మాజీ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్ ను వేధిస్తోందని ఆయన విమర్శించారు. కేసిఆర్ పట్ల ప్రభుత్వం అవమానిస్తూ అమానుషంగా ప్రవర్తిస్తోందని ఆయన మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ పేరిట కట్టుకథలు సృష్టించి, సిట్ విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వేన్నబోయిన శీను, నేలకొండపల్లి, కోనాయిగూడెం, రాజేశ్వరపురం, తిరుమలాపురం గ్రామాల సర్పంచ్ లు శీలం వెంకటలక్ష్మి ్మ, కోటి సైదారెడ్డి, దండా రంగయ్య, కమదన ప్రవీణ్, బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మరికంటి ధనలక్ష్మి ్మ, మరికంటి రేణుబాబు, తన్నీరు సత్యనారాయణ, నెల్లూరి లీలాప్రసాద్, ఎండి వాజిద్, షేక్ హుస్సేన్, గొలుసు రవి, దేగల మమత, యలమంద, సాయిని సత్యనారాయణ, బాజా నాగేశ్వరరావు, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిభిరం

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

భక్త రామదాసు సర్వీస్ సొసైటీ, మల్లారెడ్డి, నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారంనేలకొండపల్లి లోని గౌతమ్ స్కూల్ ఆవరణ నందు నిర్వహించిన ఉచిత మెగా వైద్య



శిభిరం విజయవంతమైంది. ఈ ఉచిత వైద్య శిభిరంలో 310 మంది రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు వైద్యులు నిర్వహించారు. రోగులకు వైద్యపరమైన సూచనలు చేశారు. ఈ శిభిరంలో వైద్యులు డాక్టర్ మణిశేఖర్, అనిరుద్, లలిత్, మమత, శ్రీలత, అంచూరి అనిల్ కుమార్ రోగులకువైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చా తిరుపతయ్య, కార్యదర్శి గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, క్యాంప్ చైర్మన్ మచ్చ రఘుపతిరావు, కో చైర్మన్ గెల్లా జగన్ మోహన్ రావు, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ మాజీ చైర్మన్ లు ఏటుకూరి వెంకట రామారావు, ఎల్లంపల్లి శ్రీనివాసరావు, పొన్నగాని శ్రీనివాసరావు, కనపర్తి కోటేశ్వరరావు, వల్లంచెట్ల భాస్కరరావు, యలమద్ది లెనిన్, తెల్లగొర్ల లింగస్వామి, నంచర్ల దేవి ప్రసాద్, ఓరుగంటి నారాయణరావు, షేక్ ఖాసిం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి !!

### సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజు ఉసిరికాయలపల్లిలో రక్తదానం శిబిరం

*కారేపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

ఆపదలో ఉన్న వారికి రక్తం ఇవ్వటం ద్వారా ప్రాణాలు కాపాడిన వారు అవుతారని కారేపల్లి మండల ఉసిరికాయలపల్లి సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి ్మరాజు అన్నారు. ఆదివారం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ అవరణంలో తలసేమియావ్యాధి గ్రస్తులకు సర్పంచ్ వరలక్ష్మి ్మరాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈశిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధి గ్రస్తులకు నిత్యం రక్తం ఎక్కించటం అవసరమన్నారు. వారికి ఆరోగ్యవంతులైన వారు రక్తం దానం చేయటం ద్వారా వ్యాధిగ్రస్తుల జీవితాన్ని పెంచి ప్రాణదాతలు అవుతారన్నారు. ఉసిరికాయలపల్లి



పంచాయతీలో అభి!!వద్ధితో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ ప్రజల అభిష్టాం మేరకు ప్రజారంజక పాలన

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ కు సిట్ నోటీస్ విచారణ రాజ్యాంగ విరుద్ధం.

**ఏన్కూరు ప్రధాన రహదారిపైలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన..**

**నిరసన కార్యక్రమం.జిల్లా దిశ కమిటీ మాజీ సభ్యులు బాదావత్తు బాలాజీ.**

*ఏన్కూరు,ఫిబ్రవరి 01, ప్రభాతవార్త :*

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీస్ జారీ చేయడం రాజ్యాంగ విరుద్ధమని జిల్లా దిశ కమిటీ మాజీ సభ్యులు బా దావత్తు బాలాజీ తీవ్రంగా విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అ ధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని తీ వ్రంగా ఖండిస్తూ..బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేర కు..మండల కేంద్రమైన ఏన్కూరులో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వా సిరెడ్డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో..మండల నాయకులు.. కార్యకర్తలు భా రీ ఎత్తున పాల్గొని ప్రధాన రహదారిపై భారీ ప్రదర్శన నిర్వహించి..నల్ల బ్యాడ్జీ లు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు .రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకం గా నినాదాలు చేశారు. ఈ



సందర్భంగా జిల్లా దిశ కమిటీ మాజీ సభ్యులు బా దావత్తు బాలాజీ మాట్లాడుతూ..కేసీఆర్ ను రాజకీయంగా ఎదుర్కో లేక కుట్ర పూరిత కక్షలకు ప్రభుత్వం దిగజారిందని ఆయన అన్నారు. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీగా ఉన్న బీఆర్ఎస్ ను అణిచివేయడానికే ఇప్పటికే కేటీఆర్..హరీష్ రా వుకు సిట్ నోటీసులు జారీ చేసి విచారణ చేశారని..మళ్లీ కేసీఆర్ కు సిట్ నో టీసులు జారీ చేసి విచారణకు హాజరు కావాలని చెప్పడం ఇది పూర్తిగా అనై తిక చర్య అని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో రానున్నది బీఆర్ ఎస్ ప్రభు త్వమేనని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. సి ట్ నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని..ప్రజాస్వామ్య విలువలను కా పాడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరి రక్షి ం చాల్సిన ప్రభుత్వం ప్రతిపక్ష నేతలను లక్ష ్యంగా చేసుకొని అక్రమ కేసులు..నో టీసుల ద్వారా వేధింపులకు పాల్పడుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశా రు. ప్రజాసమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ప్రజలకు అపారమైన విశ్వాసం ఉందని..ఆయనను లక్ష ్యంగా చేసుకొని తీసు కునే చర్యలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ ప్రధాత కేసీఆర్ ను కావాలని ఇరకాటంలో పె ట్టడానికి ఇలాంటి చర్యలకు ప్రభుత్వం పూనుకుంటుందని ఆయన ఆరోపిం చారు. సిట్ నోటీసులు వెంటనే రద్దు చేయకపోతే..పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తా మని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా మండల అధ్యక్షుడు వాసిరెడ్డి వెం కటేశ్వరరావు మాట్లాడుతూ...ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చు కోవ డానికి బీ ఆర్ఎస్ పార్టీ నాయకులకు సిట్ నోటీసులు జారీ చేస్తుందని ఆయ న ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న కేటీఆర్..నిన్న హరీష్ రావు..సంతోష్ కు మార్..ఇప్పుడు కే సీఆర్ కు నోటీసులు పంపి రాక్షసా నందం పొందుతున్నార ని ఆయన దుయ్య బట్టారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి..దేశాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దిన కేసీఆర్ ను ఇబ్బంది పెడితే తెలం గాణ సమాజం చూస్తూ ఊరుకోదని..రానున్న రోజుల్లో ప్రభుత్వానికి ప్రజలే క ర్రు కాల్చి వాత పెడతారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల నాయకులు..ప్రజా ప్రతినిధులు..పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మద్దులపల్లి లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న రేవంత్ ప్రభుత్వం**

**ప్రజా సమస్యల పరిష్కారంలో వైఫల్యం మండల ఉపాధ్యక్షులు సామ మోహన్ రెడ్డి, కాట్రాల రాంబాబు**

*కామేపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కెసిఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ కామేపల్లి మండలం మద్దుల పల్లి గ్రామంలో ప్రధాన రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం దగ్ధం చేశారు. బిఆర్ఎస్ శ్రేణులు నిరసన ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారిలో సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రేవంత్ ప్రభుత్వం రాజకీయ కక్ష



సాధింపులకు పాల్పడుతూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని బిఆర్ఎస్ మండల ఉపా ధ్యక్షులు సామ మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాట్రాల రాంబాబు, సర్పంచ్ పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు మండిపడ్డారు. అక్రమ నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాల ని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామ ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమం లో నాయకులు మన్నెం వెంకటేశ్వర్లు, ఇమ్మడి వెంకటేశ్వర్లు, ఎం.నాగయ్య, రామి రెడ్డి, వి.సీతారా ములు, నాగిరెడ్డి, కె.సైదు లు, కాట్రాల కోటయ్య, ఎస్.నరేశ్, సత్తి బాబు, నల్లగంటి శ్రీను, జె.రాంబాబు, కొయిని నరేష్, పులసం శ్రీను, ఎం. నాగరాజు, నిమ్మల సైదులు, దొంతి శ్రీను, ఈనిక ఉపేందర్, కాదనబోయిన వీరబా బు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలోధర్నా, రాస్తారోకో

**సిట్ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులు**

**మాజీ మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు**

*కామేపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ పేరిట చేస్తున్న రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా కామేపల్లి మండల బిఆర్ఎ స్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి అంబే ద్కర్ విగ్రహం ఎదుట నిరసన, ప్రధాన సెంటర్ లో ధర్నా, రాస్తారోకో నిర్వహించా రు. ఈ సందర్భంగా మండల పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే కేసీఆర్ ను వేధిస్తోందని విమర్శించారు. కేసిఆర్ ను ప్రభుత్వం అవ మానిస్తూ అమానుషంగా ప్రవర్తిస్తోందని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ పేరిట కట్టు కథలు సృష్టించి, సిట్ విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అజ్మీర రాజు నాయ క్, కొనకంచి శంకర్ రావు, మేదర శ్రీనివా సరావు, ఆదూరి ప్రసాద్, రాయల చిన్న వెంకటేశ్వర్లు, జరపల రాజేష్, అజ్మీర కుమార్, బత్తుల పుల్లయ్య, బత్తుల వెంక టస్వామి, దేవుండ్ల కృష్ణయ్య, మంచాల వెంకన్న, మొండ్రు పుల్లయ్య, ఆరుద్ర బ్రహ్మం, లకావత్ బీమా, గంట సంపత్, ముప్పాల రాము, కురం చిట్టిబాబు తది తరులు పాల్గొన్నారు.



# పేట పేదలకు శాశ్వత భవనాలు

**గాదెరాజు ఎస్టేట్‌లో 4వేల కుటుంబాలకు నిలువనీడ**

**మున్సిపాలిటీ నివాస అవసరాలకు వినూత్న ప్రణాళిక**

**ప్రతిష్ఠాత్మక ఇంటిగ్రెటెడ్ పాఠశాల**

**పట్టణంలో పబ్లిక్ టాయిలెట్స్**

**క్రీడాభివృద్ధికి ఇండోర్ స్టేడియం**

**అత్యంత వేగంగా పట్టణ సుందరీకరణ**

**అర్హులైనవారందరికీ ప్రభుత్వ పథకాలు**

**మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట**

**రహదారి విస్తరణకు అదనపు నిధులు**

**రాష్ట్రంలోనే అశ్వారావుపేటకు అత్యంత ప్రాధాన్యత**

**ప్రభాతవార్తతో ఎంఎల్ఏ "ఆది"**

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

కొత్తగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాలిటీని రాష్ట్రంలోనే అభివృద్ధిలో శిఖరాగ్రాన నిలబెట్టేందుకు ఎన్ని ఆటంకాలు ఎదురైనా చిత్తశుద్ధితో ఈ సంకల్పాన్ని పూర్తిచేస్తామని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె.ఆదినారాయణ ప్రకటించారు. ఆదివారం స్థానిక కాసాని పద్మశేఖర్ గార్డెన్స్‌లో తనను కలసిన ప్రభాతవార్తతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడుతూ.,ప్రజాహితానికి సంబంధించి అనేక ఆసక్తికర ప్రగతి సమాచారాన్ని వెల్లడించారు. ముఖ్యంగా ఈ మున్సిపాలిటీ పరిధిలోని అనేక వార్డుల్లో.., నివసించడానికి కనీస సౌకర్యం లేకుండా.,చిన్న చిన్న గదుల్లో రెండు మూడు కుటుంబాలు సయితం సర్దుకు జీవిస్తూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నాయని.,తాజా ఎన్నికల సందర్భంగా తాను వీధుల్లో తిరుగుతున్నప్పుడు ఈ హృదయవిదారక సన్నివేశాలు తన కంట పడటంతో మనస్తాపం చెందానని నొచ్చుకున్నారు. ఈకారణంగానే తాను రాజకీయ ప్రముఖులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రరావు తదితరులతో సుదీర్ఘంగా చర్చించి ఒక ప్రణాళికని సిద్ధం చేశామన్నారు. గాదెరాజు ఎస్టేట్స్‌లో ఓ 2 ఎకరాల ప్రదేశంలో బహుళ అంతస్థుల భవనాల (మల్టీస్టోర్డ్ బిల్డింగ్స్) నిర్మాణానికి శ్రీకారంచుట్టబోతున్నట్లు ఆయన తెలిపారు. జి ప్లస్ త్రీ పద్ధతిలో ఒకే చోట 4వేల కుటుంబాలకు పక్కా నివాస భవనాలు దీనిద్వారా అందించవచ్చునన్నారు. గడచిన మూడు దశాబ్దాల కాలాలకు పైగా కడు పేదల కుటుంబాల సంతానోత్పత్తి పెరిగిపోతున్నా ఆ నిష్పత్తిలో వారు తలదాచుకోడానికి చిన్నపాటి ఇల్లుకూడా ప్రభుత్వ పరంగా ఇవ్వని బాధాకర పరిస్థితులను మరచిపోరాదన్నారు. వంశాభివృద్ధికి తగ్గట్లుగా వారికి సంబంధించిన ఈ కనీస మౌలిక సదుపాయాలు అందించనప్పుడు అసలు పేదవాడికి ఎలాంటి న్యాయం చేసినట్లు కాదని ఆదినారాయణ బాధపడ్డారు. ఓపక్కన యజ్ఞం లా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జోరుగా సాగుతున్నప్పటికీ.,వీటి మంజూరులోని నిబంధనలకు చేరుకోకుండా మిగిలిపోయిన పేదల కోసం ఈ మల్టీస్టోర్డ్ బిల్డింగ్స్ ప్లాన్ చాలా సహకరిస్తుందన్నారు.

**పక్కా సర్వేతోనే పథకం అమలు**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేదల నివాస అవసరాలను తీర్చే ఈ పథకం అమలులో ఏవిధమైన లోటుపాట్లు లేకుండా ముందుగానే అన్నిరకాల జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని ఎంఎల్ఏ వివరించారు. వార్డుల వారీగా అర్హులైన వారి జాబితాని శాస్త్రీయ పద్ధతిలో పక్కా సర్వేద్వారా సమీకరించి.,ఆ తర్వాత మాత్రమే లబ్ధిదారుల జాబితాని ప్రకటించడం జరుగుతుందని, ఇందులో ఏ ఒక్క పేద కుటుంబానికీ అన్యాయం జరుగకుండా చూసుకునే బాధ్యత తనదేనని ఆది భరోసా ఇచ్చారు. ఇంతటి మహత్తరాశయంతో ఇంత పెద్ద ప్రాజెక్ట్‌ని డిజైన్ చేసి.,తర్వాతి దశలో మంజూరు వంటి ప్రక్రియ కోసం చిత్త శ్రమిస్తామని.,వీలైనంత త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఆతృతతో ఉన్నామని కూడా ఆయన తెలిపారు. పట్టణ పరిధిలో నూరుశాతం సిసి రహదారులు పూర్తయ్యాయన్నారు.



**పట్టణ సుందరీకరణకు మరిన్ని నిధులు**

అశ్వారావుపేట పట్టణాన్ని అన్నిరకాలుగా ఆధునీకరించేందుకు శాయశక్తులా శ్రమిస్తున్నామని, నిజానికి ఇటు భద్రాచలం రోడ్ లేదా అటువైపు ఖమ్మం రాజమండ్రి ప్రధాన మార్గంలో డివైడర్ సెంట్రల్ లైటింగ్ పనులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వ చివరి రోజుల్లోనే పాలనాపర మంజూరు తెచ్చినప్పటికీ, టెక్నికల్ శాంక్షన్ లేకపోవడంతో తాను అధికారంలోకి వచ్చాక ఈ సమస్య నుంచి తాను బయటపడటానికి ఇబ్బంది పడ్డానని ఆయన వివరించారు. నామమాత్ర మంజూరు తెచ్చినంతమాత్రాన ప్రయోజనం లేకపోవడంతో నానా తంటాలు పడి ప్రభుత్వంనుంచి ఆర్థిక వనరులు సమకూర్చుకున్నామన్నారు. అంతే కాదు హడావిడిగా మొక్కుబడి మంజూరీలు తేవడంతో ప్రయోజనం లేకపోయిందని, ఈ ఎస్టిమేషన్లలో విద్యుత్ లైన్ల మార్పిడికి అసలు ఫైనాన్షియల్ ప్రొవిజనే పెట్టలేదన్నారు. మరి రహదారికి అడ్డంగా ఉండే విద్యుత్ లైన్లను షిఫ్ట్ చేయకుండా., విస్తరణ ఎలా చేయాలి అని ప్రశ్నించారు. దీంతో అనేక విధాల కష్టపడి ప్రభుత్వంతో పోరాడి ఇలాంటి అవసరాలకు కోట్ల నిధులు అదనంగా తెచ్చుకుని పనులు పూర్తి చేస్తున్నామని చెప్పారు. డివైడర్ నుంచి డ్రెయిన్ దాకా కూడా బిటి ని వేసేందుకు, అలానే రింగ్‌రోడ్ సెంటర్‌లో 60 అడుగుల వెడల్పుతో అభివృద్ధి చేస్తున్నామని, గడచిన ఏడాదికి పైగా పట్టణ పరిధిలో ఈ అభివృద్ధి పనులు నిర్విఘ్నంగా సాగుతున్నాయని, ఈ సందర్భంగా ఎదురయ్యే అనేక సమస్యలకు స్థానిక వ్యాపారులంతా పెద్దమనసుతో సహకరిస్తున్నందుకు వారికి తాను శతధా రుణపడి ఉంటానని ధన్యవాదాలర్పించారు. మరికొద్దిరోజుల్లోనే సెంట్రల్ లైటింగ్ రోడ్ విస్తరణ పనులు పూర్తిచేసి ప్రజలకు అందిస్తామని ప్రకటించారు.

**మౌలిక సదుపాయాల కల్పనకు అదనపు నిధులు**

అశ్వారావుపేట మున్సిపల్ కార్యాలయ భవనాన్ని అత్యంత అధునాతన సౌకర్యాలతో నిర్మిస్తున్నామని ఎంఎల్ఏ జారె తెలిపారు. పాత ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో జాతీయ రహదారిమీద అతి త్వరలో ఇది నిలబడుతుందని.,చూపరులకు కడు రమ్యంగా ఉంటుందన్నారు. అలానే పట్టణ పౌరులకు వీలుగా కూరగాయల, పళ్ళ మార్కెట్ సముదాయాన్ని పూర్వపు ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంగణంలోనే ఓ వైపు మాసం దుకాణాలు మరో వైపు కూరగాయల అమ్మకాలు ఉండేలా ఓ పద్ధతి ప్రకారం సమస్త పచారీలు కూడా ఇక్కడే ఒకేచోట లభ్యమయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంఎల్ఏ తెలిపారు. దొంతికుంట బ్యూటిఫికేషన్ ఆపై మైంటెనెన్స్ విషయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఇది సరిగ్గా లేకపోతే నిత్యం ఈ పార్కుకు వెళ్ళి సేదదీరే వారికి తీవ్ర అసౌకర్యంగా ఉంటుందన్నారు. ఇదేవిధంగా ప్రతీ నెలలో మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతర అన్వేషణ, పర్యవేక్షణ, సమీక్ష లు ఉంటాయని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి రాష్ట్రంలోనే అశ్వారావుపేట మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఆదినారాయణ ప్రకటించారు. తనకు సహకరిస్తున్న ప్రజలందరికీ ఆయన ధన్యవాదాలర్పించారు. ఈ సమావేశంలో పార్టీ శ్రేణులు తాడేపల్లి రవి, జేష్ఠ సత్యనారాయణ చౌదరి, తమనంపూడి విజయ్‌కుమార్‌రెడ్డి, కానూరి మోహనరావు, జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కూరపాటి సేవలు అందరికీ ఆదర్శ ప్రాయం

**ఖమ్మం వైద్య విభాగం,ఫిబ్రవరి1(ప్రభాతవార్త)**

ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్నత మైన వైద్యం అందిస్తూ అందరి మన్ననలు పొందిన డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అందరికి ఆదర్శప్రాయం అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన కూరపాటి మల్టీ స్పెషాలిటీ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూరపాటి ప్రదీప్ కుమార్ వైద్య రంగంలో అందిస్తున్న సేవలు అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటు ధరలో అందిస్తున్న ఘనత కూరపాటికే దక్కుతుందన్నారు. కూరపాటి చిల్డ్రన్ హాస్పిటల్ పేరుతో జిల్లా ప్రజలందరికీ సుపరిచితమైన ప్రదీప్, వైద్యరంగమే కాకుండా, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమన్నారు. తలసీమియా పిల్లలకు ఉచిత వైద్యంతోపాటు, రక్తం అందించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ప్రదీప్ కుమార్ తండ్రి కూరపాటి వెంకటేశ్వర్లు తనకు ఎంతో కాలం నుండి సుపరిచితులని,



రాజకీయాల్లోనూ, వ్యాపార రంగంలోనూ రాణిస్తూ తనదైన ముద్ర వేశారని అన్నారు. అలాంటి కుటుంబం నుండి వచ్చిన డాక్టర్ ప్రదీప్ కుమార్ ఖమ్మం జిల్లాలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకోవడం అభినందనీయమని కొనియాడారు. ఈ హాస్పిటల్ ద్వారా జిల్లా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, మిక్కిలి నేని నరేందర్, కాంగ్రెస్ నాయకులు ముక్తార్, ఖమ్మం కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, చింతనిప్పు కృష్ణచైతన్య, ప్రముఖ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

బందోబస్తు విధుల్లో ఉన్న ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ విధులకు ఆటంకం కలిగించి, గాయపరిచిన పలువురుపై ఆదివారం ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించినట్టు ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ ను సిట్ అధికారులు విచారించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థన మేరకు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ర్యాలీ లో 100 మందికి మించకూడదని, దిష్టి బొమ్మల దగ్ధం చేయడం, ట్రాఫిక్ కు అంతరాయం, రోడ్ పై ధర్నాలు చేయడం వంటి చర్యలు చేయకూడదనే షరతులతో ఖమ్మం టౌన్ ఏసీపీ కార్యాలయం నుండి అనుమతి ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 11.20 గంటల సమయంలో పరిమితికి మించి 200 లకు పైగా బైక్ లతో ర్యాలీ నిర్వహిస్తూ దాదాపు 300 మందితో ఇల్లందు క్రాస్ రోడ్ పై అడ్డంగా బైటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకం గా



నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసే చర్యను నిలువరించేందుకు ప్రయత్నించిన పోలీసులపై పెట్రోల్ చల్లుతూ... భయభ్రాంతులకు గురిచేస్తూ ఉద్దేశపూర్వకంగా ఇన్స్పెక్టర్ కరుణాకర్ విధులకు ఆటంకం కలిగించి, గాయపరిచడంతో అతని చేయి విరిగిందని, స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స అందించామన్నారు.బందోబస్త్ విధులు నిర్వహిస్తున్న ఖమ్మం టూ టౌన్ ఎస్సై ఉఫాతుల్ రఫీ ఇచ్చిన ఫిర్యాదు మేరకుపగడాల నాగరాజు, అతని అనుచరులు పొయిల పొంగు ఉపేందర్, పొయిలపొంగు వెంకట్ ను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు, నామవరపు ఈశ్వర్, మాటేడి కిరణ్, భుక్య అశోక్ మరి కొంతమంది పై కేసులు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఏసీపీ తెలిపారు.

# కళ్యాణ కాంతులకు వేళాయే ! ఫిబ్రవరి నుంచే ముహూర్తాల సందడి.

**18 రోజులు తర్వాత శుభ ఘడియలు ప్రారంభం.**

**ఫిబ్రవరి 19 నుండి జూలై 11 వరకు మాత్రమే.**

**ఆగస్టు నుండి 4 నెలలు లేని ముహూర్తాలు.**

**పెళ్లిళ్లు..ఉపనయనాలు..గృహప్రవేశాలకు సర్వం సిద్ధం.**

**పెద్ద ఎత్తున జరగనున్న వ్యాపార లావాదేవీలు.**

**ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాదిమందికి ఉపాధి అవకాశం.**

*ఏన్కూరు,ఫిబ్రవరి 01, ప్రభాతవార్త :*

ఉత్తరాయణ పుణ్యకాలంలో వివాహ ముహూర్తాలు ప్రారంభం కానున్నాయి. గడిచిన మూడు నెలల నుండి లేని ముహూర్తాలు ఫిబ్రవరి నుంచి..జూన్ వర కు వరుసగా శుభ ముహూర్తాలు రావడంతో జిల్లా వ్యాప్తంగా..పెళ్లిళ్లు..ఉపన యనాలు..గృహప్రవేశాల సందడి పెరిగింది.శుభ ఘడియలు ప్రారంభం కావ డంతో జిల్లా వ్యాప్తంగా కళ్యాణ కాంతులు వీరజమ్మనున్నాయి.బలమైన ము హూర్తాల నడుమ జంటలు ఏకమయ్యే క్షణాలలో భాజా భజంత్రీలు మ్రోగను న్నాయి.శుభ ఘడియలు..వచ్చిన తరుణంలో కళ్యాణ మండపాలు..దేవాల యాలు..ఫంక్షన్ హాళ్లలను ముందుగానే బుక్ చేసుకోవడం..పెద్ద ఎత్తున శు భకార్యాలు..జరుగుతున్న నేపథ్యంలో కోట్ల రూపాయల లావాదేవీలతో పా టు ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నా యి.

**మూడు నెలల విరామం తరువాత..**

ఫిబ్రవరి 19నుండి ప్రారంభమవుతున్న శుభఘడియలలో భాగంగా..మార్చి.. ఏప్రిల్ లో ముహూర్తాల తాకిడి మరింత పెరగనుంది.మే నెలలోనూ శుభ యోగాలు అనుకూలంగా ఉండటంతో ఒకే రోజు అనేక వివాహాలు జరగను న్నాయని పండితులు చెబుతున్నారు.జూన్ ప్రారంభం వరకు వివాహాలు..ఉ పనయనాలు..నూతన గృహప్రవేశాలు కొనసాగునున్నాయి.నవంబర్ నుం డి..ఫిబ్రవరి 19 ప్రతిదీ వరకు ఎటువంటి బలమైన ముహూర్తాలు లేకపోవడం తో వేల సంఖ్యలో పెళ్లిళ్ల పెద్దఎత్తున శుభకార్యాలు నిలిచిపోయాయి.ఏప్రిల్ మే..జూన్ నెలలో అత్యధిక ముహూర్తాలు ఉండడంతో జూలై 11 తర్వాత న వంబర్ 20 వరకు చతుర్మాస విరామం ఉండడంతో అప్పుడు ముహూర్తాలు లేకపోవడంతో వేసవిలోనే అన్ని శుభకార్యాలు జరుగునున్నాయి.గ్రహ స్థితు లు అనుకూలంగా ఉండటం..నిషిద్ధి తిథులు తక్కువగా ఉండటం వల్ల ఈసా రి ముహూర్తాల సంఖ్య అధికంగా ఉందని పండితులు వివరిస్తున్నారు.ము ఖ్యంగా గురుబలంతో కూడిన శుభయోగాలు ఎక్కువగా ఉండటంతో వివా హాలకు ఇది శ్రేష్ఠ కాలమని చెబుతున్నారు.పెళ్లిళ్ల సందడి ప్రారంభం.. ముహూర్తాలు ఖరారు కావడంతో పెళ్లికొనుగోలు సందడి ఊపందుకుంది.బం గారం..వెండి దుకాణాలు..వస్త్ర వ్యాపారాలు కిటకిటలాడుతున్నాయి.కళ్యా ణ మండపాలు..ఫంక్షన్ హాళ్లు..క్యాటరింగ్ సేవలు ముందస్తు బుకింగులతో నిండిపోయాయి.ఫోటోగ్రాఫర్లు..బ్యాండ్ మేళాలు..పూల అలంకరణ వ్యాపా రులకు కూడా డిమాండ్ పెరిగింది.ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటున్నా ని ర్వాహకులు వారి స్తోమతకు తగ్గట్టు శుభకార్యాల నిర్వహణ కోసం అవసర మైన అడ్వాన్సులు చెల్లించి ఏర్పాట్లు పూర్తి చేసుకుంటున్నారు.ప్రస్తుతం జి ల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఫంక్షన్ హాలులకు ఎనలేని డిమాండ్ నెలకొని ఉం ది.గ్రామాలనుంచి పట్టణాల వరకు..శుభ కార్యాల జోరు కనిపిస్తోంది.దేవాల యాల్లో ప్రత్యేక పూజలు..ముహూర్త సేవలకు అడ్వాన్స్ బుకింగ్లు పెరిగాయి. రవాణా..వసతి రంగాలపై కూడా శుభకార్యాల ప్రభావం పడుతుండటంతో ఆర్థిక చలనం పెరుగుతోందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.

**జులై 11 వరకే శుభ ఘడియలు..**

ఏడాది అతి ముఖ్యమైన శుభ ఘడియలు ఫిబ్రవరి 19వ తేదీ నుండి ప్రారం భ మవుతూ..ఫిబ్రవరి నెలలో 19,20,21,24,25,26 తేదీలు ఉండగా..మార్చి నెలలో 1,3,4,7,8,9,11,12 వంటివి బలమైన ముహూర్తాలు ఉన్నాయి.ఇక ఏప్రిల్ నెలకు సంబంధించి16,20, 21,25,26,27,28,29 తేదీలలో మంచి ము హూర్తాలు ఉండగా..మే నెలకు సంబంధించి1,3,5,6,7,8,13,14 తేదీలలోము హూర్తాలు ఉన్నట్లు పండితులు చెబుతున్నారు.ఇక జూన్ నెలకు సంబంధిం చి 21,22,23,24,25,26,27,29 తేదీలలో బలమైన ముహూర్తాలు ఉన్నాయి అంటున్న పండితులు చివరగా జులై నెలకు సంబంధించి 1,6,7,11తేదీలు శు భ ఘడియలుగా చెబుతున్నారు.జూలై 11వ తేదీ తరువాత నవంబర్ 20 తే దీ వరకు చతుర్మాస విరామం కావడం..ఆషాడ శుద్ధ ఏకాదశి నుంచి కార్తీక శు ద్ధ ఏకాదశి వరకు ముహూర్తాలు లేకపోవడంతో నాలుగు నెలల విరామం ఉం డనుంది.నవంబర్ 21వ తేదీ నుండి ప్రారంభమవుతున్న శుభ ఘడియల్లోభా గంగా..నవంబర్ నెలలో 21,24,25,26,27,30 తేదీలు ఉండగా..డిసెంబర్ నె లలో 1,2,3,4,6,11,12,13 తేదీలలో బలమైన ముహూర్తాలు ఉన్నాయి.

**శుభకార్యాలకు అనుకూల ముహూర్తాలు..**
**మేడూరి కిరణ్ కుమార్.**

శిరిడి సాయిబాబా మందిరం వేద పండితులు ఏన్కూరు.సుదీర్ఘకాలం తర్వాత ఫిబ్రవరి 19వ తేదీ నుండి శుభ ముహూర్తాలు ప్రారంభ మవుతున్నాయి.అన్నిశుభకార్యాలకు అనువైన బలమైన ముహూర్తాలు మొ దలు కానున్నాయి.గృహప్రవేశాలు..పెళ్లిళ్లు..ఉపనయనాలు వంటి అన్ని శుభ కార్యాలు ఈ ముహూర్తాలలో చేసుకోవచ్చు.జూలై11తరువాత చతుర్మాస వి రామం ఆషాడ శుద్ధ ఏకాదశి నుండి..కార్తీక శుద్ధ ఏకాదశి వరకు నవంబర్ 20 తేదీ వరకు ముహూర్తాలు లేవు.



## యువతకు స్ఫూర్తినిస్తున్న జవాన్ వీరు సేవలు

**సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రంగుంపెల్ల గూడెం సర్పంచ్ నేతలు**

*కారేపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

దేశ రక్షణలో ఎన్నో అవాంతరాలు ఎదుర్కొంటూ యువతకు స్ఫూర్తినిస్తున్న సురక్ష బల్ జవాన్ ధారావత్ వీరు ఎంతోమంది యువకులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని గుంపెల్ల గూడెం గ్రామ గుగులోతు కృష్ణవేణి అన్నారుసింగరేణి మండల పరిధిలోని గుంపెళ్ల గూడెం గ్రామానికి చెందిన సీమ సురక్ష బల్ జవాన్ దారావత్ వీరు దేశ రక్షణలో తన జీవితాన్ని అంకితం చేసి,సేవా త్యాగాలకు ప్రతీకగా రిపబ్లిక్ డే సందర్భంగా ఆయనకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో. జవాన్ ను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో సర్పంచు గ్రామస్తులు మాట్లాడుతూ సరిహద్దుల్లో కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూ, ప్రాణాల్ని పణంగా పెట్టి మాతృభూమి భద్రతకై నిత్యం అప్రమత్తంగా ఉండే జవాన్ వీరు నిజమైన దేశభక్తికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచారన్నారు. వీధి స్థాయిలో ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన అందించిన నిష్ఠావంతమైన సేవలకు గుర్తింపుగా ప్రశంస పత్రంతో ప్రత్యేక పురస్కారం అందజేయడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు .. విధి నిర్వహణలో చూపిన క్రమశిక్షణ, సమయపాలన, ప్రజల పట్ల ఉన్న సేవాభావం ప్రతి పౌరుడికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కృష్ణ వేణి మాట్లాడుతూ.... దేశం కోసం తన సుఖసౌఖ్యాలను త్యజించి సరిహద్దుల్లో కాపలా కాస్తు చేస్తున్న సేవలుయువతకు స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యోగ సంఘ ప్రతినిధులు గుగులోత్ శంకర్, బానోత్ వీరన్న, బానోత్ రమేష్ గ్రామ పెద్దలు గుగులోత్ వీర బాబు,లకావత్ రాము వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

కలెక్టరేట్‌లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దుచేసినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ వెల్లడించారు.

## మహాకుంభాభిషేక మహోత్సవంలో రుద్రాభిషేకం.. హోమం

*జనగామ కల్చరల్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :*

శ్రీ రామలింగేశ్వర స్వామి వారి పుష్కర ప్రయుక్త మహా కుంభాభిషేక మహోత్సవము సందర్భంగా రెండో రోజు ఆదివారం దేవాలయంలో ఉదయం ప్రత్యేక పూజ కార్యక్రమంతో పాటు "శత రుద్రాభిషేకము", "హోమం", అన్న ప్రసాద వితరణ చేశారు. అలాగే సాయంత్రము వేద పారాయణం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ అప్పయ్య శాస్త్రి, దేవస్థానం చైర్మన్ రామిని రాజేశ్వర్, ఉపాధ్యక్షులు మహంకాళి హరిశ్చంద గుప్తా, ప్రధాన కార్యదర్శి కోకల మల్లేశం, కోశాధికారి అయిత శ్రీనివాసులు, సభ్యులు అల్లాడి ప్రభాకర్, పుల్లూరి శ్రీనివాస్, నాళ్ళ మధు, అల్లాడి మహేశ్వర్, పెద్ది శ్రీనివాస్, ద్వారక దాస్ బజాజ్, బాలా చారి, మారం శ్రీనివాస్, వంగపల్లి ప్రభాకర్, దారం సోమయ్య, బెల్లిదే శ్రీధర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

*రఘునాథపల్లి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :*

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రఘునాథపల్లి మండలంలోని మండలగూడెం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2007-08 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిన్ననాడు చేసిన గత స్మృతులను గుర్తుచేసుకున్నారు. అనంతరం వారికి విద్యాభ్యాసం చేసిన గురువులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాసర్ల పరశురాములు, చిదురాల నాగరాజ్యం, చిదురాల రమేష్, గుజ్జుల అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.



## తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణం.

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.**

*కారేపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త.*

మండల పరిధిలోని భీక్య తండా గ్రామంలో కొలువుదీరిన గోపయ్య సమేత లక్షీ ్మ తిరుపతమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. అదేవిధంగా మాల ధరించిన స్వాముల ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలని పేర్కొన్నారు. అనంతరం ఆలయ ధర్మకర్త అజ్మీర కృష్ణ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు గూగులోత్ కృష్ణ వేణి వీరు నాయక్, దండు ప్రవీణ్ ,ఉప సర్పంచ్ లాలు నాయకులు అజ్మీర వీరన్న, వాంకుడోత్ విజయ్, జరుపల ప్రసాద్, గుగులొత్ హారు తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ తల్లి అమ్మసత్రం కు కుర్చీలు వితరణ

*కారేపల్లి.. ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కారేపల్లి లో గసుబ్బయ్య కుంట చెరువు ఒడ్డున వెలసిన గంగమ్మ తల్లి అమ్మవారి గుడికి సంబంధించిన సత్రానికి .లింగం బంజారా గ్రామ నివాసి మేకల నాగార్జున యాదవ్ తాత మేకల రాఘవయ్యా యాదవ్ జ్ఞాపకార్థం తో 100 కుర్చీలు ఆదివారం అందజేశారు.. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ప్రజలకు ఉపయోగ పడే గంగమ్మ తల్లి సత్రానికి నాగార్జున యాదవ్ వాళ్ళ తాతా పేరు తో కుర్చీలు ఇవ్వడం .శుభ పరిమాణం అని అన్నారు. అదే విధంగా గుడి పూర్తి కావడం కొరకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్వాహకులు ఇమ్మడి తిరుపతి రావు.వార్డ్ మెంబెర్స్ అంజయ్య లింగమ్మ.మేకల కుమార్.వ్యాపార వేత్తలు సురేందర్ మానియార్ . .ఎనిక రవిరాము. కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డగోడ ఐలయ్య.గూగులోతూ సంతోష్. రామారావు. , తొగర శ్రీను, కంపాటి .రవి.సాగర్.వెంకన్న.పుట్ట నాగేశ్వరావు.కేతిమల సుధాకర్. కళ్యాణ.మద్దెబోయిన మల్లేష్ పాల్గొన్నారు

